APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | గురువారం, 9 అక్టోబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 40 | పేజీలు 12 | వెల : 5/-

## బంగారం ధరల దూకుడు

రోజురోజుకు సరికొత్త రికార్డు

తాజాగా రూ.1.25 లక్షలకు చేరిక

2లో..

## రెండు దగ్గుమందులపై నిషేధం

### ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి:** రెండు దగ్గు మందులను నిషేధిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రీలైఫ్, రెస్పీఫ్రెష్-టీఆర్‌ను విక్రయించొద్దంటూ అందులో పేర్కొంది. ఈ రెండు దగ్గు మందు ల్లోనూ కల్తీ జరిగినట్లు గుర్తించారు. వీటిని గుజరాత్‌కు చెందిన ఫార్మా కంపెనీల ఔషధా లుగా పేర్కొన్నారు. ఇటీవల మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో 'కోల్డ్‌రిఫ్' అనే దగ్గు మందు వాడడం వల్ల పలువురు చిన్నారులు మృత్యువాత పడ్డట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే 'కోల్డ్ రిఫ్'ను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ఔషధ నియంత్రణ విభాగం డీసీఏ ప్రకటించింది. చిన్నారులలో తీవ్రమైన రోగాల్ని, మరణాలను కలిగిస్తున్న ప్రమాదకర దగ్గు మందులను రాష్ట్ర ప్రభుత్వం

-మిగతా 2లో

## స్థానిక ఎన్నికలకు నేడు నోటిఫికేషన్

### హైకోర్టులో విచారణ ఉన్నప్పటికి ప్రక్రియ మొదలు

### అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డితో మంత్రుల మంతనాలు

**హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గురువారం యథావిధిగా నోటిఫికేషన్ విడుదల కానుంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉదయం 10.30 గంటలకు నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ నేటికి వాయిదా పడినప్పటికీ, ఎన్నికల నోటిఫికేషన్ పక్రియ మాత్రం ఆటంకం లేకుండా ముందుకు సాగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు ఈరోజు విచారించింది. విచారణ సందర్భంగా సుదీర్ఘ వాదనలు జరిగినప్పటికీ, తదుపరి విచారణను నేటి మధ్యాహ్నం 2.15 గంటలకు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. దీంతోమరిన్ని వాదనలు వినిపిస్తామని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. అయితే, రేపటి నోటిఫికేషన్ ఇవ్వకుండా చూడాలంటూ పిటిషనర్ తరపు న్యాయవాదులు చేసిన వాదనలను హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ రేపటికి వాయిదా పడిన వెంటనే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో రాష్ట్ర మంత్రులతోపాటు మరికొందరు ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ సహా ఇతర ముఖ్య నేతలు ఈ భేటీలో పాల్గొన్నారు. హైకోర్టులో జరిగిన సుదీర్ఘ వాదనల తీరుపై చర్చించి, రేపు హైకోర్టులో అనుసరించాల్సిన అంశాలపై అడ్వకేట్ జనరల్‌తో మంత్రులు మంతనాలు జరిపారు. నేడు విడుదల కానున్న నోటిఫికేషన్ తెలంగాణలోని 31 జిల్లాల్లోని 565 మండలాలకు

-మిగతా 2లో

# అదే ఉత్కంఠ

### బీసీ రిజర్వేషన్లపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయని హైకోర్టు

- సుదీర్ఘంగా ఇరుపక్షాల వాదోపవాదాలు
- ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినట్లేనన్న ఏజీ
- అది షెడ్యూలు మాత్రమేనన్న పిటిషనర్లు
- విచారణ నేటి మధ్యాహ్నానికి వాయిదా



**హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి:** తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో విచారణ గురువారానికి వాయిదా పడింది. రేపు మధ్యాహ్నం 2.15 గంటలకు వాదనలు వింటామని సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. స్థానిక ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ జారీపై స్టే ఇవ్వాలని పిటిషన్ కోరారు. పిటిషనర్ విజ్ఞప్తిని హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు.స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 9 జారీ చేసిన విషయం తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ బుట్టెంబారి మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా ఆర్.కృష్ణయ్య, వి.హనుమంతరావుతో పాటు పలువురు బీసీ నేతలు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. అన్ని పిటిషన్లను కలిపి సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం ప్రభుత్వానికి ఉన్నా 50 శాతానికి మించరాదన్నారు. విద్య, ఉద్యోగాల్లో 50శాతం దాటినా రాజకీయ రిజర్వేషన్లు పెంచరాదని చెప్పారు. ఏజెన్సీల్లో ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్ల సీలింగ్ వర్తించదన్నారు. "42శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదు. బీసీ కుల గణన చేశారు.. కానీ బహిర్గతం చేయలేదు. బీసీ కులగణన ఆధారంగా

-మిగతా 2లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కలిసికట్టుగా కృషి

### పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపే లక్ష్యం

### ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి

### పార్టీ నేతలకు కెటిఆర్ దిశానిర్దేశం



**హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి నేతలకు కేటీఆర్, హరీశ్ రావు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, దాన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలన్నారు. ఈమేరకు బుధవారం సమావేశం నిర్వహించారు. మాగంటి సునీత, దివంగత మాగంటి గోపీనాథ్ సోదరుడు వజ్రనాథ్ తదితర పార్టీ నేతలు హాజరయ్యారు. ఎన్నికల బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలి. ఎవరికి వారు తమకు అప్పగించిన డివిజన్లలో పూర్తిస్థాయిలో బాధ్యతలు నిర్వర్తిం చాలి. బాకీ కార్డుల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు నిర్వహించాలి. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలిస్తేనే రాష్ట్ర ప్రభుత్వానికి చెక్ పడుతుందని పేర్కొన్నారు. ప్రచారం చివరి దశలో రోడ్ షోలు నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ అధినేత కేసీఆర్ కూడా ప్రచా రానికి రావాలని కొందరు నేతలు ప్రతిపాదించినట్లు సమాచారం. అ యితే దీనిపై తదుపరి ఆలోచన చేస్తామని అన్నారు. అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని నెరవేర్చడంలో విఫలం అయ్యిందన్నారు.



## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్

**హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు పార్టీ అభ్యర్థిని కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. వి.నవీన్ యాదవ్ పేరును ఏఐసీసీ బుధవారం రాత్రి అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. నవంబరు 11న జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉపఎన్నిక జరగనుంది. గత ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి తరఫున పోటీ చేసి గెలిచిన మాగంటి గోపీనాథ్ (62) మృతితో ఈ ఎన్నిక అనివార్యమైంది. నవీన్ యాదవ్ ఆ ఎన్నికల్లో ఎంఐఎం తరఫున పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం కాంగ్రెస్‌లో చేరి, తాజాగా టికెట్ దక్కించుకున్నారు.

## జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్

### ముంబై దాడులకు ఎందుకు ప్రతీకారం తీర్చుకోలేదు

### ప్రతీకారం తీర్చుకోకుండా అడ్డుకున్నదెవరు

### తమకు జాతీయ భద్రతే ముఖ్యమన్న ప్రధాని మోడీ



**ముంబై:** 2008 ముంబై ఉగ్రవాద దాడుల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన 'బలహీనత'ను ప్రదర్శించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశ ను ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ హయాంలోని యూపీఏ పాలనపై విమర్శలు గుప్పించారు. అప్పటి రాజకీయ నిర్ణయాలు మరో దేశం నుంచి వచ్చిన ఒత్తిడి ద్వారా ప్రభావితమయ్యాయని ఆరోపించారు. ముంబై దేశంలోని అత్యంత శక్తివంతమైన నగరాల్లో ఒకటి అని, అందుకే ఉగ్రవాదులు 26/11 దాడులకు తెగబడ్డారని అన్నారు.ఇటీవల, కాంగ్రెస్ మాజీ హోం మంత్రి పి. చిదంబరం ముంబై ఉగ్రదాడుల గురించి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ఒత్తిడి వల్ల తాము పాకిస్తాన్‌పై దాడి చేయలేదని చెప్పారు. ముంబై దాడుల తర్వాత మన భద్రతా దళాలు పాకిస్తాన్‌పై దాడి చేయడానికి సిద్ధమయ్యాయయని, కానీ వేరే దేశం ఒత్తిడి కారణంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భద్రతా బలగాలను ఆపిందని చిదంబరం అన్నారు. దీనిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఏ దేశం ఒత్తిడి తెచ్చిందో వెల్లడించాలని

-మిగతా 2లో

## గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటాం

- ఏ ఒక్కరికీ అన్యాయం జరగరాదు
- 2లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చండి
- గన్‌పార్క్ వద్ద విద్యార్థులకు మద్దతుగా కవిత దీక్ష

2లో





## కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి

### హామీలను అమలు చేయలేక చతికిల పడ్డ ప్రభుత్వం

### బాకీకార్డులను విడుదల చేసిన వేముల ప్రశాంత్ రెడ్డి

**నిజామాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి:** కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సూచించారు. నయ వంచక కాంగ్రెస్ పాలనను ప్రజల్లో ఎండగట్టాలని ఆయన సూచించారు. వివిధ పథకాల ద్వారా ప్రజలకు కాంగ్రెస్ బాకీ పడ్డ డబ్బులు చెల్లిస్తేనే ఓటు వేస్తాం అని మీ ఇంటికి ఓటు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నీలదీయండి అని ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. వేల్పూర్ మండల కేంద్రంలోని కేసీఆర్ కాలనీలో ప్రజలకు స్వయంగా కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రశాంత్ రెడ్డి

-మిగతా 2లో

## జూబ్లీహిల్స్ బరిలోకి దించండి

### బిజెపిని కోరిన మాధవీలత

**హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదల అవ్వడంతో రాష్ట్ర రాజధానిలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రముఖ రాజకీయ పార్టీలు నేతలు జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానంలో ఎవరిని బరిలోకి దించాలా అని చర్చలు చేపడుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ నేత మాధవీలత జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలు సంబంధించి రంగంలోకి దిగారు. బీజేపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరినట్లు తెలిపారు. ఇందుకోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ డా.లక్ష్మణ్‌ను కలిసినాట్లు ఆమె తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని బీజేపీ పెద్దలను కలిసి విజ్ఞప్తి చేస్తున్నానని.. ఈ ఉప ఎన్నికలు పార్టీకి చాలా ముఖ్యమైనవని అన్నారు. ప్రజలకు బీజేపీ పట్ల నమ్మకం, ప్రేమ, అభిమానం విపరీతంగా ఉందని మాధవీలత తెలిపారు. తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనల వల్ల నష్టం జరిగిందని..

-మిగతా 2లో

## ఆపరేషన్ కాగర్ అంతిమ యుద్ధమేనా?

**నీలగిరి వార్త ప్రతినిధి:** దేశ అంతర్గత భద్రతకు పెనుప్రమాదం మావోయిజం అంటూ దేశంలో శాంతిని నెలకొల్పడమే లక్ష్యంగా ఆపరేషన్ కాగర్ నిర్వహిస్తున్నట్లు ఇది చివరి యుద్ధం అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ అనిల్ చంద్ర షా స్పష్టం చేయటం తెలిసిందే. ఈ క్రమంలో నక్సల్ ప్రభావిత ప్రాంతాలైన రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం చేస్తూ ముఖ్యమంత్రులతో నిర్వహించిన 13 సమావేశాలలో ఒక్క ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో 9 సమావేశాలు నిర్వహించారు అంటే అర్థం చేసుకోవచ్చు కేంద్రం ఎంత సిరియస్ గా ఉందో. ఇటీవల కొత్త ఢిల్లీలో జరిగిన భారత్ మంథన్ కార్యక్రమంలో అమిత్ షా మాట్లాడుతు మావోయిస్టులకు మద్దతుగా మీడియాలో కథనాలు, జర్నలిస్టులు వ్యాసాలు రాస్తున్నట్లు, ఢిల్లీ కేంద్రంగా మరికొందరు మద్దతు ఇస్తున్నట్లు, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సైతం మినహాయింపు కాదు అని తెలిపారు. మొత్తంగా అర్బన్ మావోయిస్టుల

-మిగతా 2లో



## ఫీజు రియంబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం హామీ

### దీపావళి వరకు బంద్ వాయిదా వేసిన విద్యాసంస్థలు

**హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి:** ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య ప్రభుత్వం ఇచ్చిన హామీతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసుకుంది. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని సమాఖ్య ప్రతినిధులు కలసి తమ సమస్యలను వివరించారు. అనంతరం వారు సమావేశమై నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వం దీపావళి లోపల రూ.300 కోట్ల బకాయిలను విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. దీంతో అక్టోబర్ 13వ తేదీ నుంచి ప్రారంభం కావాల్సిన సమ్మెను, కళాశాలల బంద్ కార్యక్రమాన్ని అక్టోబర్ 23వ తేదీ వరకు (దీపావళి మరుసటి రోజు వరకు) వాయిదా వేయాలని నిర్ణయించారు. అయితే, దీపావళి నాటికి బకాయిలు విడుదల కాకపోతే.. అక్టోబర్ 23న మళ్లీ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటా మని సమాఖ్య స్పష్టం చేసింది. ఇక, దసరా ముందు విడుదల చేసిన రూ.200 కోట్ల బకాయిల్లో సుమారు 70 మైనారిటీ, జనరల్ కళాశాలలకు ఒక్క రూపాయి కూడా అందలేదని సమాఖ్య పేర్కొంది. ప్రభుత్వం వెంటనే నిధుల విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.



# బంగారం ధరల దూకుడు

## రోజురోజుకు సరికొత్త రికార్డు

### తాజాగా రూ.1.25 లక్షలకు చేరిక

**హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి:** ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. బంగారం ధర రోజుకో సరికొత్త రికార్డును నమోదు చేస్తోంది. మొన్నటి వరకు 10 గ్రాముల ధర రూ.లక్ష దాటితేనే ఔరా అనుకున్న వాళ్లంతా.. తాజాగా రూ.1.25 లక్షలకు చేరుకోవడం చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. అంతర్జాతీయంగానూ పుత్తడి ఔన్సు తొలిసారి 4వేల డాలర్ల మార్కును దాటింది. అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్, ఆ దేశ ఆర్థిక పరిస్థితిపై నెలకొన్న అనిశ్చితులు పసిడికి తాజాగా డిమాండ్ పెంచుతున్నాయి. బంగారం ధర బుధవారం మరింత పెరిగింది. ఒక్కరోజే రూ.2,290 పెరిగి ఆల్‌టైమ్ హైకి చేరింది. బుధవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర తొలిసారి రూ.1,26,070కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,16,750కి చేరింది. మరోవైపు వెండి ధర కూడా బంగారంతో పోటీపడి మరీ పెరిగిపోతోంది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.58 లక్షలుగా ఉందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. పసిడి ధరలు పెరగడానికి అనేక కరాణాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ట్రంప్ అధిక టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులకు తోడు అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ కూడా ఓ కారణంగా పేర్కొంటున్నాయి. వడ్డీరేట్లను ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఇంకా తగ్గిస్తుందన్న అంచనాల మధ్య మదుపరులు తమ పెట్టుబడులను సురక్షిత సాధనమైన పుత్తడి వైపునకు మళ్లిస్తున్నారు. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. దీంతో పసిడి ధరలు అంతకంతకూ పెరుగుతూ పోతున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,780 వద్ద కొనసాగు తోంది. 22 క్యారెట్ల పసిడి రూ.1,12,900 పలుకుతోంది. అటు వెండి సైతం కిలో రూ.1.56 లక్షలు దాటింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4034 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 48.62 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.79గా ఉంది.అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్యంపై టారిఫ్‌ల ప్రభావం, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, కేంద్ర బ్యాంకులు కొనుగోళ్ల కారణంగా సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించే పుత్తడి వైపు పెట్టుబడులు మళ్లడమే దీనికి కారణం. దాదాపు రెండేళ్లక్రితం ఔన్సు బంగారం ధర 2 వేల డాలర్ల దిగువనే ఉండేది. అలాంటిది ఈ ఒక్క క్యాలెండర్ సంవత్సరంలోనే దాదాపు 50 శాతం మేర పెరగడం గమనార్హం. ఈ పెరుగుదలతో పసిడి కొనుగోళ్లకు ప్రజలు వెనకడుగు వేస్తున్నారు. పండగ సీజన్‌లో వ్యాపారాలు తగ్గడంతో ఆభరణ వ్యాపారులు సైతం ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# రెండు దగ్గుమందులపై నిషేధం

-మొదటి పేజీ తరువాయి

నిషేధిస్తూ చర్య తీసుకుంది. రీలైఫ్, రెస్పిఫ్రెష్-టీఆర్ అనే రెండు సిరప్‌లను విక్రయించరాదు అని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం పిల్లల భద్రతను ముఖ్యంగా పరిగణించి తీసుకోవడం విశేషం. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో కోల్డ్‌రిఫ్ సిరప్ కారణంగా 16 చిన్నారుల మరణాలు చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. డాక్టర్ల పర్యవేక్షణ లేకుండా ఎడపెడా పిల్లలకు దగ్గు, జలుబు సిరప్‌లు ఇవ్వకూడదని అధికారిక సూచనలు కూడా జారీ అయ్యాయి. కాంచీపురంలో తయారు చేసిన కోల్డ్‌రిఫ్ సిరప్‌పై ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ తనిఖీలు నిర్వహించింది. ఈ సిరప్‌ను తక్షణం తెలంగాణలో విక్రయించరాదని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలోని అన్ని హాస్పిటళ్లు, ఫార్మసీలు ఈ నిషేధాన్ని వెంటనే అమలు చేయాల్సినట్లు సూచించబడింది.

# జూబ్లీహిల్స్ బరిలోకి దించండి

-మొదటి పేజీ తరువాయి

ఇప్పుడు ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. అధిష్ఠానం పరిశీలిస్తున్న అభ్యర్థుల జాబితాలో తన పేరూ ఉందని తెలిసింది. అవకాశం ఇస్తే ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉంటానని ఆమె స్పష్టం చేశారు. అదేవిధంగా.. అవకాశం రాకపోయినా, ఒక పోలింగ్ బూత్ బాధ్యతలు ఇచ్చినా సంతోషంగా స్వీకరిస్తాను. గెలుపు కోసం కృషి చేస్తాను. ఢిల్లీ, వారణాసి, ఝార్ఖండ్, మహారాష్ట్ర వంటి పలు రాష్ట్రాల్లో బీజేపీ గెలుపు కోసం పనిచేశానని తెలిపారు. తన రాజకీయ ప్రయాణం బీజేపీ పెద్దల ఆశీర్వాదం, అభిమానంతోనే కొనసాగుతోందని మాధవీ లత పేర్కొన్నారు. గత 18 నెలలుగా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నానని ఆమె అన్నారు.

# జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్

-మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం కారణంగా భారత్ తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ బలహీనత ఉగ్రవాదుల్ని బలపరిచిందని, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా దేశం పదే పదే ఉగ్రవాదానికి మూల్యం చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. ఉగ్రదాడి అనంతరం సైనిక చర్యను అడ్డుకుంటూ ఆనాడు నిర్ణయం తీసుకున్నదెవరో చెప్పాలని కాంగ్రెస్‌ను నిలదీశారు. దేశంలో అత్యంత శక్తివంతమైన నగరాల్లో ముంబై ఒకటి కావడంతోనే ఉగ్రవాదులు దానిపై దాడి చేశారన్నారు. నాటి నిర్ణయం ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని, దేశ ప్రజలకు ఈ విషయం తెలియాలని అన్నారు. కాంగ్రెస్ చూపించిన బలహీనతే ఉగ్రవాదులకు బలంగా మారిందన్నారు. జాతీయ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడిందని ఆక్షేపించారు. తమ ప్రభుత్వానికి దేశం, దేశ పౌరుల భద్రతే అత్యంత ముఖ్యమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టామని గుర్తు చేశారు. ఉగ్రవాదంపై తమ ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుం దనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు.మన దేశ భద్రత, పౌరుల భద్రత కన్నా మరేది ముఖ్యం కాదని మోడీ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ ప్రస్తావిస్తూ, నేటి భారతదేశం తన శత్రువులను వారి ఇళ్లలోకే వెళ్లి హతమారుస్తోదని ప్రధాని అన్నారు. నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ 'వికసిత్ భారత్'ను ప్రతిబింబించే ప్రాజెక్ట్ అని ప్రధాని అన్నారు. కొత్త విమానాశ్రయం ద్వారా మహారాష్ట్రలోని రైతుల ఉత్పత్తులు మిడిల్ ఈస్ట్, యూరప్ మార్కెట్లతో అనుసంధానించబడుతాయని చెప్పారు.

# అదే ఉత్కంఠ

-మొదటి పేజీ తరువాయి

42శాతం రిజర్వేషన్లు అంటున్నారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు మాత్రం 2011 జనాభా ఆధారమని చెబుతున్నారు. ఎస్సీ, ఎస్టీల జనాభా పెరిగిందా? తగ్గిందా? ఆ లెక్కలు ప్రభుత్వం వద్ద లేవు. ఎస్సీ, ఎస్టీల జనాభాను లెక్కలోకి తీసుకోకుండా బీసీ రిజర్వేషన్లు ఎలా?2018లో 34శాతం బీసీ రిజర్వేషన్లు ఇదే కోర్టు కొట్టివేసింది. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికల నిర్వహణకు మేం వ్యతిరేకం కాదు. రాజ్యాంగ విరుద్ధంగా ఎలా నిర్వహిస్తారు?" అని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. "బీసీ రిజర్వేషన్ల బిల్లును అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. రాజకీయాలకు అతీతంగా మద్దతు లభించింది. జీవో నంబర్ 9పై స్టే ఇవ్వాలని కోరడం సరికాదు. సమగ్ర కులగణన ద్వారానే ప్రభుత్వం ముందుకెళ్తోంది. ప్రజాసంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. బీసీ ప్రత్యేక (డెడికేటెడ్) కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను 50 శాతానికి మించి పెంచొచ్చు. శాసనవ్యవస్థ చేసిన చట్టాన్ని ఎవరూ ప్రశ్నించలేరు. సవరణ చేసినా, చట్టం చేసినా శాసనవ్యవస్థదే నిర్ణయం. చట్టసభలు చేసిన చట్టాలను కొంతమంది గవర్నర్లు త్రిశంకు స్వర్గంలో ఉంచుతున్నారు. నెలలపాటు ఏ నిర్ణయమూ చెప్పడం లేదు. బిల్లును ఆమోదించడం లేదు, తిరస్కరించడం లేదు, తిప్పిపంపడం లేదు. తమిళనాడులో ఒక బిల్లు ఏళ్లతరబడి గవర్నర్ వద్దే ఉంది. ప్రజల ద్వారా ఎన్నికైన సభలు చేసే చట్టాలను ఆమోదించకపోతే ఎలా? ఆర్టికల్ 200ను గవర్నర్లు దుర్వినియోగం చేస్తున్నారు. వారు నిర్ణయం తీసుకోకపోవడంతో వ్యవస్థ స్తంభించిపోతోంది. బీసీ రిజర్వేషన్ల విషయంలోనూ గవర్నర్ ఇలాగే వ్యవహరించారు. వారి చర్యల వల్ల ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేకపోతున్నాయి. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని, ఎన్నికల ప్రక్రియలో కోర్టులు జోక్యం చేసుకోవద్దనే తీర్పులున్నాయి. (ఈమేరకు ఎన్నికల షెడ్యూల్‌కు సంబంధించిన నోటిఫికేషన్‌ను కోర్టుకు అందజేశారు) ఈ సమయంలో స్టే ఇవ్వడం కూడా సరికాదు. సమగ్ర అధ్యయనం తర్వాతే బీసీ బిల్లు చేశారు, జీవో తెచ్చారు. పూర్తి వాదనలు విన్న తర్వాతే జీవో నెంబరు 9పై నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వం తరఫున పూర్తి స్థాయి వాదనలు సమర్పిస్తాం" అని సింఘ్వీ కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో తదుపరి విచారణను హైకోర్టు గురువారం మధ్యాహ్నానికి వాయిదా వేసింది.

# ఆర్టీసీని విధ్వంసం చేసిన వారి మొసలి కన్నీరు

## ఛలో బస్ భవన్ పేరుతో రాజకీయ కుట్రలు

## బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

**హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి:** బీఆర్ఎస్ పార్టీ చేపట్టబోతున్న ఛలో బస్ భవన్ కార్యక్రమంపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఛలో బస్ భవన్ చేపట్టేవారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఛలో బస్ భవన్‌తో అనవసరమైన రాజకీయ కుట్రకు తెరలేపుతున్నారని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికులపై కేసులు పెట్టిన వాళ్లు ఈ రోజు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. గతంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే మాజీ సీఎం కేసీఆర్ కనీసం పట్టించుకోలేదని గుర్తు చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం గాంధీ భవన్‌లో మాట్లాడారు.. ఆర్టీసీపై బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేస్తున్నారని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆర్టీసీలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామని తెలిపారు. ఆర్టీసీ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సంరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ బకాయిలను తాము కడుతున్నామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం గుడిని, గుడి లింగాన్ని మింగినట్టు ఆర్టీసీని పూర్తిగా ధ్వంసం చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఛార్జీలు పెంచలేదని స్పష్టం చేశారు. ఆర్టీసీ పరిరక్షణ కోసం కొంత ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు. ఆర్టీసీకి లాభాలు వచ్చే విధంగా కార్యాచరణ తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం సిటీ బస్సుల్లో పెంచిన ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ.. రేపు(గురువారం) బీఆర్ఎస్ పార్టీ ఛలో బస్ భవన్‌కు పిలుపునిచ్చింది.

# హైకోర్టులో ప్రభుత్వం బలమైన వాదనలు

## కేసు ఖచ్చితంగా గెలుస్తామని మహేశ్ గౌడ్ ధీమా

**హైదరాబాద్:** తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాదులు బలమైన వాదనలు వినిపించారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో విచారణ నేటికి వాయిదా పడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారమే నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. గురువారం ఉదయం నుంచి జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల కేసు కచ్చితంగా గెలుస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. దాదాపు 90 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో కుల సర్వే జరిగిందని, బీసీల నోటి ముద్దను భాజపా లాగే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. బీసీల బిల్లుకు అసెంబ్లీలో అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

# ఆపరేషన్ కాగర్ అంతిమ యుద్ధమేనా?

-మొదటి పేజీ తరువాయి






సమచారం తమ వద్ద ఉన్నట్లు చెప్పకనే చెప్పారు. తెలుగు రాష్ట్రాల నుండి ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం వరకు లొంగిపోయిన మావోయిస్టులు తాము ఆ మార్గం ఎంచుకోవడానికి పేదరికం, ఫ్యూడలిజం, కుల వివక్ష, సమాజంలో తమ పట్ల అణచివేత వంటి కారణాలు అని అత్యధికులు పేరుకోవడం ఇక్కడ గమనించాల్సిన అంశం. బంగారు భవిష్యత్తు పై కలలు కంటూ పాఠశాలలు, వసతి గృహాలు, విశ్వవిద్యాలయలు నుండి వస్తున్న విద్యార్థులకు విప్లవ బాటలో పంపే మాస్టర్ మైండ్లు ఎవ్వరు అని రాష్ట్ర పోలీస్ యంత్రాంగానికి తెలిసిన ఈ చట్రంలో చట్టం చేతులు కట్టివేస్తూ అత్యంత హేయమైన చర్యలకు కొందరు ప్రజాప్రతినిధులు పాల్పడటం వెలుగులోకి రాకపోవడం ఓ రహస్య ఒప్పందం. ఆరు దశాబ్దాల మావోయిస్ట్ ఉద్యమంలో గడిచిన నాలుగు దశాబ్దాలుగా అత్యధికులు ఆ బాట పట్టడం గమనిస్తే అమ్మ పుట్టినిల్లు మేనమామకు తెలియదా అన్నట్లు ప్రభుత్వ వైఫల్యం కనిపిస్తుంటే మరోవైపు అదే ప్రభుత్వాలతో ఫక్తు ఉద్యమ వ్యాపారవేత్తలు లోపాయికారీ ఒప్పందలు చేసుకోవడం గొప్ప విషయం. ఉద్యమ పార్టీగా పేరుపొందిన గులాబీ పార్టీని ఎన్నో ఆశలు, ఆశయాలకు ప్రతికగా బావించి గుండెలకు అద్దుకొని అధికారం అందిస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దశాబ్దం పాటు నిరాశ, నిస్పృహలు, అశాంతి, అసమానతలను పెంచి నిరుద్యోగ పరిశ్రమలను స్థాపించడంతో ఆర్పలేని మంటలతో ఒక తరం యువత ఆగ్రహజ్వాలలకు సజీవసాక్ష్యంగా మారింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల కావస్తున్నా బాధిత తరానికి బరోసా ఇవ్వడంలో అలసత్వం చూపడం రాజ్యాంగేతర శక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం మాజీ మావోయిస్టులకు అధికార ప్రాధాన్యత ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ కాంట్రిబ్యూషన్ కనిపిస్తుంది. ముఖ్యమంతి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వరకు అర్బన్ మావోయిస్టుల ఆమోదముద్ర లేనిది ఆ నేతలు నిర్ణయం తీసుకోరు అంటే అతిశయోక్తి కాదు. తెలంగాణ రాష్ట్రంలోని కోల్ బెల్ట్ ప్రాంతం నుండి మావోయిస్టుల కోసం పని చేసే కొందరు యువత వివిధ రాష్ట్రాల్లో ఉపాధి అవకాశాలను పొందటం విశేషం. నిన్న మొన్నటి వరకు విశ్వవిద్యాలయాలకు పరిమితం అయింది మావోయిజం అనుకున్న తరుణంలో పాఠశాల విద్యార్థులు ఉండే వసతి గృహాలను అడ్డలుగా చేసుకున్న బాధ్యతారాహిత్య వ్యవస్థలో బలహీనమైన బ్రతుకులకు భద్రత ఎలా లభిస్తుంది?. బాధ్యత గల కొందరు ప్రజాప్రతినిధులు, బలవంతులైన అసాంఘిక శక్తులు వక్తలు కలిసి ఆడుతున్న క్రూరమైన క్రీడలో కరదువిలో తుపాకీ పట్టిన కరుడుగట్టిన విప్లవకారుల నుండి ఓటు బ్యాంక్ రాజకీయ సమాజంలో బాధ్యత గల యువతరం తమకు తెలియకుండ బలి అవుతుండటం కాదనలేని పచ్చి నిజం. ఆపరేషన్ కగార్ మాత్రమే కాదు ఆపరేషన్ అర్బన్ వస్తె తప్ప భావితరాలకు భవిష్యత్తు ఉండదు..

# జస్టిస్ గవాయ్‌పై దాడికి నిరసన

## ప్లకార్డులతో నిరసన తెలిపిన ఉద్యోగులు

**హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి:** భారత ప్రధాన న్యాయ మూర్తి బిఆర్. గవాయిపై జరిగిన దాడికి నిరసనగా తెలంగాణ సచివాలయంలో ఆగ్రహావేశం వ్యక్తమైం ది. సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యం లో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. ఉద్యోగులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని జస్టిస్ గవాయి జిందాబాద్', దళితులపై దాడులు ఆపాలి, న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడాలి అంటూ నినాదాలు చేశారు. సి.జె.ఐ. బిఆర్. గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం, చట్ట వ్యవస్థ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం నేతలు మాట్లాడుతూ .. బిఆర్. గవాయి దేశ అత్యున్నత న్యాయస్థానానికి చెందిన రెండవ దళిత ప్రధాన న్యాయమూర్తి. ఆయనపై దాడి జరగడం అంటే న్యాయవ్యవస్థ, సామాజిక సమానత్వం మీద దాడి చేసినట్లే. ఇది ప్రజాస్వామ్యానికి పెద్ద మచ్చ అని పేర్కొన్నారు. నిరసనలో పాల్గొన్న ఉద్యోగులు బి.ఆర్. గవాయికి సంఘీభావం వ్యక్తం చేస్తూ, ఆయనకు పూర్తి భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటాం

## ఏ ఒక్కరికీ అన్యాయం జరగరాదు

### 2లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చండి

### గన్‌పార్క్ వద్ద విద్యార్థులకు మద్దతుగా కవిత దీక్ష

**హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి:** గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. గన్ పార్కు అమరవీరుల స్తూపం వద్ద గ్రూప్-1 అభ్యర్థులు చేపట్టిన ఆందోళనలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అవకతవకలు జరుగుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పేరు కోసం బోగస్ ఉద్యోగాలు ఇవ్వొద్దని చెప్పారు. అభ్యర్థులు ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం కష్టపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. పారదర్శకంగా పరీక్షలు పెట్టండి. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక పాత ఉద్యోగాలే ఇచ్చారు. ఇవి తప్పుడు పరీక్షలు. కాంగ్రెస్ కోసం వారిని ఎంపిక చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడాలి. మిమ్మల్ని విద్యార్థులు నమ్మారు.. వారి పక్షాన నిలబడండి. మూల్యాంకనం సరిగా జరగాలి. కోర్టుల్లో జడ్జీలకు అర్థం అయ్యేదాకా పోరాటం చేస్తాం. గ్రూప్-1 నియామకాలను రద్దు చేసి.. మళ్లీ పరీక్ష నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత బుధవారం నిరసనకు దిగారు. నిరుద్యోగులకు మద్దతుగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. విద్యార్థుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో కొంత మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి గ్రూప్ 1 పెట్టారా అని ప్రశ్నించారు. తెలిసో తెలియకనో గత పదేళ్లలో గ్రూప్ 1 పెట్టలేదన్నారు. నిరుద్యోగులతో అధికారంలోకి వచ్చి వాళ్ళనే రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పరీక్ష రాసిన విద్యార్థులు.. ఉద్యోగాలు వచ్చిన విద్యార్థులు రాసిన పేపర్లు బయట పెట్టమని అడుగుతున్నారన్నారు. 50 వేల పాత ఉద్యోగాలు ఇచ్చి తాము ఇచ్చినం అని అంటున్నారని విమర్శించారు. ప్రొఫెసర్ హరగోపాల్‌ను స్వయంగా కలుస్తామని.... వ్యవస్థ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులలో నిరుద్యోగులను మోసం చేస్తే కుర్చీలో నుంచి తీసి బయట పడేస్తారని హెచ్చరించారు. ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ మీటింగ్ ఉందన్నారు. ప్రజా ఆగ్రహానికి గురికావొద్దని ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగాలు వచ్చిన వారిపై తమకు కోపం లేదని.. అక్రమంగా తెచ్చుకున్న వారిపైనే కోపమని కవిత స్పష్టం చేశారు.

# స్థానిక ఎన్నికలకు నేడు నోటిఫికేషన్

-మొదటి పేజీ తరువాయి

సంబంధించిన స్థానిక సంస్థల ఎన్నికలకు వర్తిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,749 ఎంపీటీసీలు, 565 జడ్పీటీసీలు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల కమిషన్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. రేపు ఆయా జిల్లాల్లోని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. మొదటి విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీకు ఎన్నికలు జరగనున్నాయి. ఫస్ట్ ఫేస్?లో 2,963 ఎంపీటీసీ స్థానాలకు, 292 జడ్పీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ రిలీజ్ కానుంది. ఇందుకు గాను అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్లు దాఖలు చేయొచ్చు. వీటికి అక్టోబర్ 11వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. మొదటి విడత జరిగే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు అక్టోబర్ 23వ తేదీన పోలింగ్ జరగనుంది. ఓట్ల లెక్కింపు నవంబర్ 11న జరగనుంది.

# అందుబాటులోకి టిటిడి క్యాలెండర్లు, డైరీలు

## ఎంపిక చేసిన ప్రాంతాల్లో అమ్మకాలు

**తిరుమల:** తిరుమల శ్రీవారి భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం 2026 సంవత్సరం క్యాలెండర్లు, డైరీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎంపిక చేసిన ప్రాంతాల్లో, తితిదే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తితిదే తెలిపింది. తిరుమల, తిరుపతిలోని దేవస్థానం పరిపాలనా భవనాల ఎదురుగా ఉన్న సేల్స్ కౌంటర్, శ్రీ గోవిందరాజ స్వామి ఆలయం సమీపంలోని ధ్యాన మందిరం, తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం ప్రాంతాలు, తిరుచానూరు లో ఉన్న తితిదే పబ్లికేషన్ స్టాల్స్‌లలో అందుబాటులో ఉన్నాయని పేర్కొంది. విజయవాడ, విశాఖపట్నం, చెన్నై, హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్ శ్రీవారి ఆలయాల్లో, బెంగళూరు, దిల్లీ, ముంబయి, వేలూరు, రాజమండ్రి, కర్నూలు, కాకినాడ, నెల్లూరులోని తితిదే కల్యాణ మండపాల్లో 2026 సంవత్సరం క్యాలెండర్లు, డైరీలను భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తితిదే వెల్లడించింది. దేవస్థానం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వారికి తపాలా శాఖ ద్వారా డైరీలు, క్యాలెండర్లను పొందే సౌలభ్యం గతంలో మాదిరిగానే కొనసాగుతుందని తితిదే పేర్కొంది.

# కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి

-మొదటి పేజీ తరువాయి

పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లా డుతూ.. కాంగ్రెస్ పాలనపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ప్రజలకు బాకీ ఉన్న హామీ లను కాంగ్రెస్ బాకీ కార్డు రూపంలో ప్రజలందరికీ చేరవేయా లని కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నయవంచక హామీలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 'కాంగ్రెస్ బాకీ కార్డు ఉద్యమం' ను బాల్కొండ నియోజకవర్గం వ్యాప్తంగా విస్తృతంగా చేపడతామని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను పూర్తిగా మోసం చేసిం దని, ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. ప్రజల పట్ల ఈ కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని, వంచనను బయటపె ట్టడానికి బీఆర్ఎస్ పార్టీ 'బాకీ కార్డు' రూపంలో ప్రజల్లోకి తీసుకు వస్తోందని పేర్కొన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని గద్దె నెక్కింది అని ఎమ్మెల్యే అన్నారు. మేము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలన్ని అమలు చేస్తాం అని ఎన్నికల్లో ప్రతి వేదికలో చెప్పారు. ప్రజలను నమ్మించడానికి మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డులను పంచి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చి 22 నెలలు కావస్తుంది కానీ ఏ ఒక్క హామీ కుడా సక్రమంగా అమలు చేయలేదు అని ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
గురువారం
09.10.2025

# హిందూ సనాతన ధర్మాన్ని కాపాడుదాం

## - నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు బిక్షపతి యాదవ్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

హిందూ సనాతన ధర్మాన్ని ప్రతిఒక్కరు కాపాడాలని కాపాడుదాం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ అన్నారు.హిందూ ధర్మ పరిరక్షణకై నిరంతరం పాటుపడుతున్న గురువు శ్రీ శ్రీ శ్రీ రాధా మనోహర్ దాస్ ని హైదరాబాద్ కు వచ్చిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ రాధా మనోహర్ దాస్ ఇస్కాన్ ప్రచార కార్యకర్తగా ఉన్నప్పటినుండి శ్రీకృష్ణుడి ధర్మ ప్రసంగాలను వింటూ గురువుగారిని అనుసరిస్తున్నామని ఇరు తెలుగు రాష్ట్రాలలో హిందూ గుడుల పైన హిందూ సనాతన ధర్మం పైన జరుగుతున్న దాడుల గురించి ఆయన ముందుండి ప్రశ్నించడమే కాకుండా మన సనాతన ధర్మ గొప్పతనాన్ని ప్రజలందరికీ చాటిచెబుతున్నారని అన్నారు. గురువుగారితో పాటు పూజలో పాల్గొనే అవకాశం కలగడం అలాగే వివిధ అంశాల గురించి చర్చించే అవకాశం కలగడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలియజేశారు అలాగే ఈ సందర్భంగా రాధా మనోహర్ దాస్ హిందూ సనాతన ధర్మ పరిరక్షణ కోసం పాటుపడుతున్న వ్యక్తులకు గాని సంస్థల గాని ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని మద్దతును తెలియజేస్తూ ఆర్థికంగా బలోపేతం చేయడమే కాకుండా సంఘటితంగా ముందుకు వెళ్లినప్పుడే మన ధర్మాన్ని కాపాడుకోగలుగుతామని అన్నారు. ధర్మ పరిరక్షణకు అందరూ ముందుకు రావాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హిందూ సనాతన ధర్మ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ గుప్తా సచిన్ తదితరులు పాల్గొన్నారు



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ మాజీ మంత్రివర్యులు పట్నం మహేందర్ రెడ్డి మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ మున్సిపాలిటి మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి కుమార్తె వివాహంలో పాల్గొని నూతన వధూవరులను తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చిప్ విప్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ మాజీ మంత్రిపట్నం మహేందర్ రెడ్డి మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, అధ్యక్షులు బేకు శ్రీనివాస్, పండరి , సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, గణేష్, ఎండి జాకీర్ , పెరికె శివ, సంతోష్ కుమార్ ముదిరాజ్, ఎండి లాయక్, మైసిగారి శ్రీనివాస్, రషీద్, కృష్ణ గౌడ్, కొలన్ బల్ రెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.



# కూతురు వివాహానికి రావాలంటూ వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి కి ఆహ్వానం అందజేసిన కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

130-సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి కుమార్తె వివాహ మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం ను అందజేశారు. తన కుమార్తె వివాహానికి సకుటుంబంగా విచ్చేసి నూతన వదువరులను ఆశీరదించాలని కోరారు. ఈ సందర్భంగా గుడిమెట్ల సురేష్ రెడ్డి తో పాటు , గుడిమెట్ల సోమశేఖర్ రెడ్డి , సుభాష్ రెడ్డి లు పాల్గొన్నారు.



# పారిశ్రామిక ప్రాంతాలలో ప్రజాసేవలో కేఆర్ఎస్ఆర్ ఫౌండేషన్

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

ఆపదలో
ఉన్నవారికి మేమున్నాం
కేఆర్ఎస్ఆర్ ఫౌండేషన్
తాజాగా బీరంగూడ దేవాలయ నిర్మాణానికి
5 లక్షల విరాళం
ప్రతి శనివారం వృద్ధుల ఆశ్రమాలకు,
రోగులకుఅల్పాహారం భోజనం
ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల కోసం
స్ట్రెచర్స్,వీల్ చైర్స్ పంపిణీ
కబడ్డీ క్రీడాకారులను ఆదరించి,
భోజన వసతులు ఏర్పాటు

పఠాన్ చెరువు శాంతినగర్, శ్రీనగర్ జంటకాలనీల్లో కొలువైన అయ్యప్ప స్వామి దేవాలయ ఆధునీకరణ ఆపదలో ఉన్నవారికి మేమున్నాం అంటున్న కేఆర్ఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గురు స్వామి రమా సంజీవరెడ్డి దంపతులు బీరంగూడ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో 1000 కాలనీల భక్తులకు అన్నదానం నిర్వహించిన కె ఆర్ ఎస్ ఆర్ ఫౌండేషన్. పటాన్ చెరువు మండల పాటి గ్రామానికి చెందిన గురుస్వామి కొత్త కాపు రమా సంజీవరెడ్డి దంపతులు భవన నిర్మాణ రంగంలో ఎన్నో జీవితంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని, వ్యాపారంలో ఎంతో ఆర్థిక నష్టానికి గురి అయినప్పటికీ, మొక్కవోని ధైర్యంతో పట్టుదలగా వ్యాపారంలో ఉంటూ అనతి కాలంలోనే గురుస్వామి రమా సంజీవరెడ్డి దంపతులు వ్యాపార రంగంలో పేరు తెచ్చుకొని,ప్రజల మన్ననలతో ఎంపీటీసీగా గెలిచి పటాన్ చెరువు ఎంపీపీ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం గురుస్వామి రమా సంజీవరెడ్డి జీవితంలో తాము సాధించిన విజయమని ఆయన తెలియజేశారు.పారిశ్రామిక ప్రాంత పరిశ్రమలలో పని చేస్తున్న ఇల్లు లేని కార్మికులకు సొంత ఇల్లు కల నెరవేరుస్తూ, వారికి అందుబాటులో ఉన్న ధరలకే ఇండిపెండెంట్ ల ఇళ్లను కట్టించి ప్రాంతాల ప్రజల మన్నలను పొందగలిగామని రమా సంజీవరెడ్డి దంపతులుతెలిపారు పటాన్ చెరువు ప్రాంతంలో చాలా ఇండిపెండెంట్ ఇండ్ల కాలనీలను ఏర్పాటు చేసి, ఆయా కాలనీల వాసుల మౌలిక వసతుల అవసరాలు ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి వారి సమస్యలను తీర్చుతుండడం కేఆర్ఎస్ఆర్ ఫౌండేషన్ గొప్ప కార్యమనిపఠాన్ చెరువు,శాంతినగర్ శ్రీనగర్ జంటకాలనీల వాసులు తెలియజేశారు ఇదే విషయమై గురు స్వామి కొత్త కాపు రమా సంజీవరెడ్డి దంపతుల్ని సంప్రదించగా జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నామని, భగవంతుడి కృప తమయందు ఉన్నది కావున ఉన్నదానిలో ప్రజలకు కొంత సేవ చేయాలని తపన తమలో ఏర్పడిందని అన్నారు. అయ్యప్ప స్వామి ఆశీర్వచనములు, అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల దయ, కృప తమపై ఉంటే ఇంకా ఇటువంటి ప్రజా సామాజిక సేవలు చేయాలని ఉన్నదని గురు స్వామి కొత్త కాపు రమా సంజీవరెడ్డి దంపతులు అంటుండడం వారి మంచితనానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు.







# వోల్వో ఏసీ బస్సులో దర్జాగా కూర్చొని దర్జాగా గంజాయి స్మగ్లింగ్?

ఒడిశా నుంచి
హైదరాబాద్‌కు బస్సు లో
తరలిస్తున్న నిందితుడు?
చాకచక్యంగా పట్టుకున్న
రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్
బృందం?
రామోజీ ఫిలిం సిటీ వద్ద
పట్టివేత నిందితుడు నాభిన్
నాయక్ అరెస్టు?

**(రంగారెడ్డి జిల్లా నీలగిరివార్త)**

ఒడిశా నుంచి హైదరాబాద్‌కు వోల్వో ఏసీ బస్సులో తరలిస్తున్న సుమారు 20.600 కేజీల గంజాయిని రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం చాకచక్యం గా పట్టుకుంది. ఈ గంజాయి విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ. 11 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన నిందితుడు నాభిన్ నాయక్ అలియాస్ హరిని అరెస్టు చేశారు.అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం ఒడిశాకు చెందిన నాభిన్ నాయక్ అలియాస్ హరి, 4 పెద్ద బ్యాగులలో 20 కేజీలకు పైగా గంజాయిని నింపి, వాటిని వోల్వో బస్సులోని లగేజ్ బాక్స్‌లో పెట్టాడు. తాను మాత్రం ఎవరికీ అనుమానం రాకుండా దర్జాగా ఏసీ బస్సులో కూర్చుని హైదరాబాద్‌కు వస్తున్నాడు గతంలో కూడా ఈ నిందితుడు భారీగా గంజాయి స్మగ్లింగ్ చేస్తూ హైదరాబాద్‌లోని రాయదుర్గం ప్రాంతంలో ఎస్ఓటీ పోలీసులకు పట్టుబడినట్లు సమాచారం.

**రామోజీ ఫిలిం సిటీ వద్ద పట్టివేత నిందితుడు నాభిన్ నాయక్ అరెస్టు**



నిందితుడు నాభిన్ నాయక్ ఒడిశా నుంచి గంజాయినితీసుకొస్తున్నాడు అనే పక్కా సమాచారం అందుకున్న రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. ఏఈఎస్ జీవన్ కిరణ్, సీఐలు సుభాష్ చందర్ , ఇతర సిబ్బందితో కలిసి ఒక బృందం రామోజీ ఫిలిం సిటీ వద్ద బస్సును నిలిపి తనిఖీలు నిర్వహించింది. బస్సులోని లగేజ్ బాక్స్‌ను తనిఖీ చేయగా, అందులో నాలుగు బ్యాగుల్ని నింపి ఉంచిన 20.600 కేజీల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.నిందితుడు నాభిన్ నాయక్‌ను అదుపులోకి తీసుకున్నారు

# ఆహ్వానం

**ఎల్బీనగర్ నీలగిరి వార్త అక్టోబర్ 8**

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి దేవాలయంలో నిర్వహించనున్న ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా దేవాలయ ట్రస్టీ శశికళ ,ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో కొత్తపేట్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం మాజీ ధర్మకర్త మధుసాగర్ తదితరులు పాల్గొన్నారు.



# సన్మానించుకుందాం రా!?

ఎవని ఆస్థానమది
ఎవరికి న్యాయస్థానమది
ఎవని ధర్మమది

ఎవరికి సనాతన ధర్మమది
ఎవడు వాని తలను తీసేసాడు
ఎవరు వాని తలను అతికించాలి
ఎవని అహంకారమది

ఎవరి ముసుగులోని దురహంకారమది
ధర్మం మర్మం తెలిసిన వాడెవడు
ఎవని సంకలో దాగుంది సనాతన ధర్మం
బూటును విసిరేసిన వాడెవడు
సనాతన ధర్మాన్ని సంకనాకిస్తున్నవాడెవడు

న్యాయస్థానం సిద్ధమైంది
వాయిదాకు అవకాశం లేని తీర్పు
నువ్వు విసిరేసిన బూటు అక్కడుంది
నువ్వు విసిరేయని బూటు నీ కాలికుంది
సర్వోన్నత న్యాయస్థానం సాక్షిగా
ఏ బూటుతో సన్మానిస్తావో? రా
ఇక సనాతన ధర్మాన్ని సన్మానించుకుందాం రా!?

**- కట్టెకోల చిన నరసయ్య**
**9951260316**

**(సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై కాలి బూటుతో దాడి సంఘటనకు స్పందనగా.....)**

# శుభాకాంక్షలు

**తుర్కయంజాల్ నీలగిరి వార్త (అక్టోబర్8):**

తెలంగాణ నూతన డీజీపీగా నియమితులైన. బి. శివధర్ రెడ్డి ని వారి కార్యాలయంలో టీపిసిసి రాష్ట్ర నాయకుడు కొత్త కురుమ శివకుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రతి రూపాయి ప్రజా అవసరాలకు వినియోగించాలన్నదే కూటమి లక్ష్యం

## రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పెదబయలు/ ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండల కేంద్రంలో టీడీపీ కూటమి నాయకులు ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ హాజరై, ప్రజలకు సేవల ప్రాధాన్యతను వివరించారు ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రూపాయి ఆదాయాన్ని ప్రజల అవసరాలకు వినియోగించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం జీఎస్టీ ద్వారా సమకూరుతున్న ఆదాయాన్ని ప్రజల సంక్షేమానికి మలచడమే కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్యతరగతి వర్గాలకు గొప్ప ఉపశమనం కలిగిస్తాయని కేంద్రంలోని దుకారణాలు, ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందచేసి సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ వివరించారు అలాగే జీఎస్టీతో ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందన్నారు. జీఎస్టీ సంస్కరణలతో మేక్ ఇన్ ఇండియాకు ఊతమిస్తూ, భారతీయ బ్రాండ్లు గ్లోబల్ మార్కెట్‌లో పోటీ పడే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. దేశీయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని, ఈ సంస్కరణలు ప్రతి ఇంటికీ లాభం కలిగిస్తాయి అని అన్నారు.అలాగే సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎలా మేలు జరిగిందో, అదే విధంగా ప్రస్తుత సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సూపర్ జీఎస్టీగా మార్చిందని.. దీని ద్వారా కూడా ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందన్నారు. అలాగే జీఎస్టీ 2.ఓ కింద అనేకమైన స్లాబ్స్ ఏవైతే ఉన్నాయో మధ్యతరగతి, దిగు మధ్యతరగతి వారికి చాలా ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. కిరాణా సామాగ్రి గతంలో ఉన్న శ్లాబ్‌ను తగ్గించడం జరిగిందని, కొన్నింటిపై జిఎస్టీ తీసివేయడం జరిగిందన్నారు. జిఎస్టీ 2.ఓ ద్వారా ప్రతి కుటుంబానికి కూడా నెలసరి రూ. 15,000 ఆదా కానుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అలాగే ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్ తీసుకున్న నిర్ణయాన్ని ఈ రోజు భారతదేశంలో ఉన్న ప్రజానీకం అందరు కూడా హర్షిస్తా ఉన్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యొక్క నాయకత్వంలో ఈ రాష్ట్రం ప్రగతి పథంలో



నడుస్తుందన్నారు.అలాగే జిఎస్టీలో తీసుకువచ్చిన నూతన సంస్కరణల వల్ల సుమారు రూ.8,000 కోట్లు రాష్ట్ర ప్రజలకు ఆదా అవుతుందని చెప్పారు. పేదలు, మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చటమే లక్ష్యంగా జీఎస్టీ సంస్కరణలు తెచ్చారన్నారు. 2047 నాటికల్లా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యాల సాధనకు జీఎస్టీ సంస్కరణలు, సూపర్ సిక్స్, పీ4 కార్యక్రమాలు శక్తివంతంగా పని చేస్తాయని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పెదబయలు పి ఎ సి ఎస్ చైర్మన్ నరంజి ప్రసాద్,లక్ష్మీపేట సర్పంచ్ లకే అశోక్ కుమార్,టీడీపీ సీనియర్ నాయకుడు లొట్టి త్రినాధ్(చిన్ని) మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, మహిళా అధ్యక్షురాలు కిముడు మహేశ్వరీ,జనసేన మండల అధ్యక్షులు పవన్ కుమార్, జనసేన నాయకులు చెట్టి ఆనంద్, బీజేపీ నాయకులు రామయ్య, నగేష్,అరకు పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షులు కూడ భూషణం రావు,టీడీపీ సీనియర్ నాయకులు జంపారంగి ధనుంజయ,తిరుపతి రావు, మేఘరాజు,వెంకటరమణ, టీడీపీ బీజేపీ జనసేన నాయకులు పాల్గొన్నారు

# అంగనవాడి కేంద్రాల్లో పిల్లల పట్ల బాధ్యత వహించాలి

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ముంచింగి పుట్టు మండల పరిషత్ కార్యాలయం నందు ఐసిడిఎస్ సిడిపిఓ యు విమల కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం నకు హాజరైన ఐ టి సి ఎం ఎస్ కె ప్రదం జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి రావు కార్యక్రమానికి హాజరైన మహిళా కార్యదర్శులు అంగన్వాడీ కార్యకర్తలకు నిపుణభారత్ గైడెన్స్ లో ఉన్న అభివృద్ధులు, మూడు సంవత్సరముల నుండి ఐదు సంవత్సరముల పిల్లలలో జరిగే అభివృద్ధిలకు సంబంధించి అసెస్మెంట్ ఏ విధంగా నిర్వహించాలి అనే అంశాలపై వీరికి శిక్షణ నిర్వహించి ఉన్నారు. ఈ కార్యక్రమమునకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే ధర్మారావు మంగళవారం జరిగిన కలెక్టర్ వారి వీసీ కార్యక్రమానికి సంబంధించిన అంశాల పై మహిళా కార్యదర్శులు మరియు అంగన్వాడీ కార్యకర్తలకు సూచనలు ఇచ్చి ఐసిడిఎస్ నకు సంబంధించిన అన్ని యాప్లకు సంబంధించి నమోదులు అపార్ ఐడి మరియు నెట్వర్క్ సమస్యల గురించి వివరణ ఇస్తూ మండల స్థాయిలో ఏ విధమైనటువంటి అవాంతరాలు లేకుండా పనులు జరిగించాలని లేనియెడల తగు చర్యలు తీసుకొని బడతాయని తెలియజేశారు. కడుతుల గ్రామంలో నిర్వహించిన పోషణ మహ కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ ప్రథమ్ కోఆర్డినేటర్ తిరుపతి రావు సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమా నికి హాజరైన తల్లులకు గ్రామస్తులకు పౌష్టికాహారం పైన అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టికాహారం పైన అవగాహన కల్పించి పిల్లల పోషణ పై సూచించారు.




# కమలా జూనియర్ కళాశాలలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

## సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం

**మార్కాపురం, అక్టోబరు 8 ( నీలగిరివార్త): ప్రతినిధి**











స్థానిక కమలా జూనియర్ కళాశాలలో బుధవారం నాడు జిఎస్టీ 2.0 తగ్గింపు అంశంపై విద్యార్థుల కోసం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ శ్రీ దేసు సుధాకర్ గారు ఆద్వర్యంలో చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జిఎస్టీ 2.0 ద్వారా పేద మరియు మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం రోజువారీ అవసరాలపై గల పన్ను భారాన్ని తక్కువ చేసింది. కొన్నివస్తువులపై జిఎస్టీని 18% నుంచి 5% కు, మరికొన్నింటిపై 0% కు తగ్గించడం అభినందనీయం," అని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఇంటర్ విద్యామండలి ప్రకాశం జిల్లా ఆర్ఐఓ శ్రీ ఆంజనేయులు ఆదేశాల మేరకు, మంగళవారం నాడు కళాశాల విద్యార్థులకు జిఎస్టీ 1.0, జిఎస్టీ 2.0పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని అర్థశాస్త్ర అధ్యాపకుడు శ్రీ సింగెపోగు శ్యాంబాబు ద్వారా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.బుధవారం జరిగిన పోటీల్లో చక్కా రేవంత్ మొదటి బహుమతి, ఎన్. శివారెడ్డి రెండవ బహుమతి, బాసాని శృతి మూడవ బహుమతి గెలుచుకున్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడ్డాయి.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బద్వేలి వెంకట శేషులు, సాంస్కృతిక మరియు సామాజిక అంశాల కోఆర్డినేటర్ సింగెపోగు శ్యాంబాబు, అధ్యాపకులు పాట్లావత్ చిన్న బాలాజీ నాయక్, ఆంజనేయులు రెడ్డి, ఏడుకొండలు, పిజికల్ డైరెక్టర్ షేక్ నాగూర్ వలి , పేరం శ్రీను, పర్సనేని కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపిటిసి శంకర్ రెడ్డి ని పరామర్శించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు

**నీలగిరి వార్త అక్టోబర్ 8**

గోనెగండ్ల మండలం పెద్ద మర్రీ వీడు గ్రామం లో మాజీ ఎంపీటీసీ శంకర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నారు విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించిన ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ మతి బుట్టా రేణుక,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ వారికి మనోధైర్యాన్ని కల్పించారు.

ఈ కార్యక్రమంలో మురారి రెడ్డి గారు,గోనెగండ్ల మండల అధ్యక్షులు కేవీ కృష్ణారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బందే నవాజ్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు దొరబాబు,రాష్ట్ర సాంస్కృతి విభాగం నాయకులు కాశీవిశ్వనాథ్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు చికెన్ రాజా,అల్లా బకాష్, పుట్టపాశం గంగాధర్, అగ్రహారం సర్పంచ్ రంగారెడ్డి, ఎంపిటిసి జైపాల్ రెడ్డి,పెద్ద మర్రి వీడు నాయకులు నరసన్న ఆచారి, గోనెగండ్ల మండలం బీసీ సెల్ అధ్యక్షులు ధనుంజయ్,గ్రామ అధ్యక్షులు కిష్టన్న గౌడ్,మాజీ సర్పంచ్ దేవేంద్ర,వెంకన్న గౌడ్, గజేంద్ర గౌడ్,మండలడాక్టర్ విభాగం నాయకులు కరీం, జరగల రఫీ, కే లోకేష్,మురువణి నాగేష్,ఈ సురేష్ గౌడ్, కుమ్మరి తిమ్మప్ప, కేశన్న,రంగన్న, మండల బీసీ సెల్ నాయకులు నబి, మహబూబ్ బాషా, శిక్షావలి, పెద్దయ్య, లింగన్న, రామలింగప్ప, మాల తిమ్మప్ప,లింగమయ్య,ప్యాకెట్, వెంకటేశు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార సంస్థలపై రెండోరోజూ ఐటి దాడులు

## వ్యాపార వర్గాల్లో కలకలం రేపుతున్న చర్య

## జిఎస్టీ, ఐటి ఎగవేతలపై అధికారుల ఆరా

**విజయవాడ,అక్టోబర్8( నీలగిరివార్త): ప్రతినిధి**

వ్యాపార సంస్థలపై ఆదాయపుపన్నుశాఖ అధికారుల దాడులు వ్యాపార వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. గుంటూరు నగరంలోని కందిపప్పు కమీషన్ ఏజెంట్ వెంకటేశ్వరరావు నివాసంలో ఆదాయ పన్నుశాఖ అధికారుల తనిఖీలు రెండో రోజూ కొనసాగాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో కందిపప్పు సరఫరా కాంట్రాక్టు పొందిన వెంకటేశ్వరరావు.. ఆదాయపన్ను చెల్లించలేదు. 30 ఏళ్లుగా కమీషన్ వ్యాపారంతోపాటు రియల్ ఎస్టేట్, బంగారం వ్యాపారం చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఇటీవల హైదరాబాద్‌లోని ఓ దుకాణంలో ఐటీ సోదాలు నిర్వహించగా.. గుంటూరు, విశాఖపట్నంలోని కమీషన్ ఏజెంట్లకు పెద్ద మొత్తాల్లో బంగారు బిస్కెట్లు అమ్మినట్లు తేలింది. దీంతో అప్రమత్తమైన అధికారులు విజయవాడలోని ఐటీ దర్యాప్తు విభాగం ఆధ్వర్యంలో 30 బృందాలుగా ఏర్పడి గుంటూరు, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం, వినుకొండ ప్రాంతాల్లోని దాల్ మిల్లు వ్యాపారుల ఇళ్లు, వ్యాపార ప్రాంతాల్లో సోదాలు చేస్తున్నారు. గుంటూరు దర్గారోడ్డులోని ఓ బహుళ అంతస్తుల సముదాయంలోని వెంకటేశ్వరరావు ఫ్లాట్‌లో బుధవారం సోదాలు కొనసాగించారు. గుంటూరులోని కమీషన్ ఏజెంట్ సంస్థపై నిర్వహించిన తనిఖీల్లో కీలక సమాచారం లభ్యమైంది. కందిపప్పు, పచ్చిపప్పు వ్యాపారంతోపాటు రూ.కోటి, రూ.2 కోట్ల విలువైన చిట్టీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఇంత పెద్ద మొత్తాల్లో చిట్టీలు వేసేవారి పేర్లు, వివరాల్ని అధికారులు సేకరిస్తున్నారు. వెంకటేశ్వరరావు నుంచి సరకులు కొనుగోలు చేసిన ఏపీ, తెలంగాణ, తమిళనాడు రాష్టాల్లోని మిల్లర్ల వివరాల్ని అధికారులు పరిశీలిస్తున్నారు. త్వరలోనే ఆ మిల్లుల ఖాతా పుస్తకాల్ని తనిఖీ చేయనున్నారు. అలాగే వైజాగ్‌లోని కమీషన్ ఏజెంట్ ఇంట్లోనూ తనిఖీలు చేపట్టారు. ఇప్పటి వరకు ఎంతమందికి సరకులు సరఫరా చేశారు.. ఏమేరకు లెక్కల్లో చూపారనే అంశాలను ఐటీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. కమీషన్ ఏజెంట్లు బ్యాంకుల్లో జరిపిన వ్యాపార లావాదేవీల వివరాలు, లాకర్లలో భద్రపరచిన బంగారం, ఆస్తుల వివరాల్ని సేకరించారు. వీరికి బినామీలుగా ఉన్నవారి వివరాల్ని సైతం రాబట్టారు. తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. వైజాగ్‌లోని కమీషన్ ఏజెంట్ నాలుగు అంతస్తుల భవనంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వహిస్తూ రూ.లక్ష నుంచి రూ.2 లక్షలు విలువ చేసే ఖరీదైన శుభలేఖల్ని ముద్రిస్తున్నట్లు గుర్తించారు. సదరు వ్యాపారి బంగారం, వెండి, ఎలక్ట్రానిక్ వస్తువులు, సిమెంటు, ఫర్నీచర్ వ్యాపారాలు చేస్తున్నారు. ప్రభుత్వ కాంట్రాక్టులు చేసే వారికి పెట్టుబడులు పెడుతున్నట్లు అధికారుల పరిశీలనలో తేలింది. ఆయా వ్యాపారాల్లో జరిపిన లావాదేవీలకు ఏమేరకు జీఎస్టీ చెల్లించారు..? ఐటీ రిటర్న్‌ల వివరాల్ని అధికారులు సేకరిస్తున్నారు.

# దగ్గుమందు తయారీ సంస్థపై ఉదాసీనత

## తమిళనాడు తీరుపై కేంద్రం ఆగ్రహం

**న్యూఢిల్లీ,అక్టోబర్8( నీలగిరివార్త): ప్రతినిధి**

దగ్గు మందు వివాదం నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై కేంద్ర ఆరోగ్య శాఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల మధ్యప్రదేశ్‌లో చాలా మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దగ్గుమందును తమిళనాడులోని కాంచీపురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారు చేసింది. ఈ నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై కేంద్ర ఆరోగ్య శాఖ వర్గాలు స్పందించాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిందించుకునే సమయం కాదని.. జవాబుదారీతనం అవసరమని ఆరోగ్య శాఖ వర్గాలు పేర్కొన్నట్లు సమాచారం. కేంద్రం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ.. తమిళనాడు ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ చర్యలు తీసుకోవడంలో విఫలమైందని పేర్కొన్నట్లు తెలుస్తోంది. డీసీజీఐ స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ లైసెన్స్ ఎందుకు రద్దు చేయలేదని తమిళనాడు ప్రభుత్వాన్ని కేంద్ర ఆరోగ్య శాఖ ప్రశ్నించినట్లు సమాచారం.

# జహీరాబాద్ కేంద్రంలో నిర్వహించిన ఊరేగింపులో పాల్గొన్నా బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి

**నీలగిరివార్త ఎల్లారెడ్డి:**

ప్రముఖ శాస్త్రవేత్త బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పైడి ఏల్లారెడ్డి అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం జహీరాబాద్ పట్టణ కేంద్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.అమ్మవారి భక్తి ఊరేగింపులో నాయకులు పైడి ఎల్లారెడ్డి పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. ఈ పవిత్రమైన ఊరేగింపులో ఆయన భక్తి శ్రద్ధలతో అమ్మతల్లికి పూలమాలలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ, అమ్మ ఆశీస్సులతో జైరాబాద్ నియోజకవర్గం ప్రాంతం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ ఊరేగింపులో ఆయన ప్రజలతో కలసి నడిచారు, వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ, భక్తి వాతావరణంలో పాలుపంచుకున్నారు. నాయకుడి రాకతో ఊరేగింపులో మరింత శోభ పెరిగింది. ఆయన పాల్గొనడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.అమ్మవారి కృపతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రాంతం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ పవిత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# అద్దె బస్సు కార్మికులకు రక్షణ కల్పించాలి

**నీలగిరి వార్త అక్టోబర్ 8**

ఆర్టీసీలో పనిచేస్తున్న అద్దె బస్సు కార్మికులకు రక్షణ కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు డిమాండ్ చేశారు నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ డిపోకు చెందిన హైర్ బస్ కడప జిల్లా మైదుకూరు వెళుతున్న సందర్భంలో దువ్వూరు దగ్గర ఇంటిదగ్గర బస్సు ఆపలేదని బస్సు డ్రైవర్ అయిన మహమ్మద్ పై దాడి చేయగా తలకు బలమైన గాయాలు తగిలాయని అన్నారు ఇప్పటికే బస్సులో 120 మంది ప్యాసింజర్లు ప్రయాణిస్తుండగా ఎక్కడపడితే అక్కడ ఆపడం ఎలా కుదురుతుందని అన్నారు డ్రైవర్ మహమ్మద్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు కర్నూలు జిల్లాలో గతంలో ఎమ్మిగనూరు దగ్గర కూడా డ్రైవర్ పై దాడి చేయడం జరిగిందని తెలిపారు అద్దె బస్సు డ్రైవర్ల పై దాడి చేసిన సందర్భంలో ఆర్టీసీ యాజమాన్యమే జోక్యం చేసుకొని దాడి చేసిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే ఆర్టీసీలో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకొని తగినన్ని బస్సులు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు దాడి జరిగిన సందర్భంలో వారికి అయ్యే మెడికల్ ఖర్చులను ప్రభుత్వమే భరించాలని కోరారు దాడి జరిగిన సందర్భంగా డ్రైవర్ ఆరు నెలలు పాటు ఇంటిదగ్గర విశ్రాంతి చేసుకోవాల్సిన అవసరం ఉందని వారికి ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించాలని కోరారు దాడిలో గాయపడిన మహమ్మదుకు ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు ఉమ్మడి కర్నూలు జిల్లా నే కాకుండా కడప అనంతపురం జిల్లాలో కూడా బస్సులు నిలిపి నిరసన వ్యక్తం చేసినట్లు ఆయన తెలియజేశారు

రాబోవు కాలంలో డ్రైవర్లకు రక్షణ కల్పించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమవుతామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో హైర్ బస్సు కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు సుబ్బయ్య గౌడు గౌరవ సలహాదారుడు ఎస్ నివాసులు జిల్లా కార్యదర్శి యు నివాసులు జిల్లా నాయకులు రాంబాబు చెన్నకేశవులు మద్దిలేటి మధు ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# స్థానిక ఎన్నికలకు నేడు నోటిఫికేషన్

## హైకోర్టులో విచారణ ఉన్నప్పటికి ప్రక్రియ మొదలు

## అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో మంత్రుల మంతనాలు

**హైదరాబాద్,అక్టోబర్8( నీలగిరివార్త): ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గురువారం యథావిధిగా నోటిఫికేషన్ విడుదల కానుంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉదయం 10.30 గంటలకు నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ నేటికి వాయిదా పడినప్పటికీ, ఎన్నికల నోటిఫికేషన్ పక్రియ మాత్రం ఆటంకం లేకుండా ముందుకు సాగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు ఈరోజు విచారించింది.

విచారణ సందర్భంగా సుదీర్ఘ వాదనలు జరిగినప్పటికీ, తదుపరి విచారణను నేటి మధ్యాహ్నం 2.15 గంటలకు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. దీంతోమరిన్ని వాదనలు వినిపిస్తామని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. అయితే, రేపటి నోటిఫికేషన్ ఇవ్వకుండా చూడాలంటూ పిటిషనర్ తరపు న్యాయవాదులు చేసిన వాదనలను హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ రేపటికి వాయిదా పడిన వెంటనే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో రాష్ట్ర మంత్రులతోపాటు మరికొందరు ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ సహా ఇతర ముఖ్య నేతలు ఈ భేటీలో పాల్గొన్నారు. హైకోర్టులో జరిగిన సుదీర్ఘ వాదనల తీరుపై చర్చించి, రేపు హైకోర్టులో అనుసరించాల్సిన అంశాలపై అడ్వకేట్ జనరల్‌తో మంత్రులు మంతనాలు జరిపారు. నేడు విడుదల కానున్న నోటిఫికేషన్ తెలంగాణలోని 31 జిల్లాల్లోని 565 మండలాలకు సంబంధించిన స్థానిక సంస్థల ఎన్నికలకు వర్తిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,749 ఎంపీటీసీలు, 565 జడ్పీటీసీలు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల కమిషన్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. రేపు ఆయా జిల్లాల్లోని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. మొదటి విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీకు ఎన్నికలు జరగనున్నాయి. ఫస్ట్ ఫేస్?లో 2,963 ఎంపీటీసీ స్థానాలకు, 292 జడ్పీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ రిలీజ్ కానుంది. ఇందుకు గాను అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్లు దాఖలు చేయొచ్చు.

# కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

### బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ ఇండస్ట్రీ ఏరియాలో " నాసెన్స్ ల్యాబ్ కంపెనీ" లో మీనాక్షి కాంట్రాక్టర్ సర్వీస్ కాంట్రాక్ట్ లో రాజ్ కుమార్, నవీన్, అనే కార్మికులు గత కొన్ని సంవత్సరాల నుంచి నాసెన్స్ ల్యాబ్ కంపెనీ లో పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల పనిచేస్తున్న రాజ్ కుమార్, నవీన్, కంపెనీ ల్యాబ్ నుంచి మానేయడం జరిగింది... ఇద్దరు కార్మికులకి, ఒక్కనెల వేతనం, మొత్తం 18000/-వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు మీనాక్షి సర్వీస్ కాంట్రాక్ట్ ర్ ఎన్నిసార్లు అడిగినా ఈ కార్మికుల పట్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని, అడిగి అడిగి విసుగు చెందిన కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "నాసెన్స్ ల్యాబ్ కంపెనీ" కాంట్రాక్టర్ వద్దకు బయలుదేరి పలుమార్లు చర్చించి కార్మికులు, రాజ్ కుమార్, నవీన్, కి రావలసిన ఒక నెల వేత్తనం18000/- రూపాయలు ఇప్పించడం జరిగింది...కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు...



# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు బలమైన శక్తి కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

డీసీసీ కార్యాలయంలో ఈరోజు జరిగిన ఓటు చోరి సంతకాల ప్రచార అవగాహన సమావేశంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు బలమైన శక్తి అని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకువాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ హరివర్ధన్ రెడ్డి, శాట్ చైర్మన్ శ్రీ శివసేనారెడ్డి ఎమ్మెల్సీ శ్రీ బస్వరాజ్ సారయ్య, పీసీసీ కార్యదర్శులు శ్రీ గజ్జెల కాంతం, శ్రీ మిథున్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ బండి రమేష్, శ్రీ కోలన్ హనుమంత్ రెడ్డి, పీసీసీ సభ్యులు శ్రీ మహిపాల్ రెడ్డి, శ్రీ భూపతి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ సి సెల్ అధ్యక్షులు శ్రీ పత్తి కుమార్, మల్కాజ్గిరి సభ్యులు చంద్రశేఖర్ లతో కలిసి పాల్గొనడం జరిగింది..

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ భారతదేశ పౌరులు ఓటు హక్కుల తొలగింపును అంతం చెయ్యాలని డిమాండ్ చెయ్యాలని కోరారు.. బిజెపి ప్రభుత్వం రాజకీయంగా దెబ్బతీసెందుకే ప్రజాసౌమ్యాన్ని కూని చేసేందుకే ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ ప్రియతమానేత శ్రీ రాహుల్ గాంధీ గారి సుఆలోచనతో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకాతావాకలు జరగకుండా ఉండేదుకు కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు..టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ



కార్యక్రమంలో మెషిన్ రీడబుల్ ఓటర్ జాబితాను హక్కు దారుని ఫొటోలతో పాటు ఎన్నికలకు ముందు ఛాయాచిత్రాలతో కూడిన డ్యూప్లికేషన్ మరియు చేర్పుల జాబితాను బహిరంగంగా విడుదల చేసేలా చూసుకోవాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు,చైర్మన్ లు, ఎస్ సి, బీసీ, ఎస్ టి, లేబర్ సెల్ నాయకులు, మహిళ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవదళ్ నాయకులు, కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# అధికారి స్వయంగా పరిశీలన

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**

తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (టీపీసీబీ) అధికారి రాకేష్ జవహర్ నగర్ డంప్ యార్డ్‌ను సందర్శించి, గత పది రోజులుగా కొనసాగుతున్న తీవ్ర దుర్వాసన సమస్యను పరిశీలించారు. ఈ డంప్ యార్డ్ నుంచి విపరీతంగా వ్యాపిస్తున్న దుర్వాసన వల్ల చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలకు తీవ్ర తలనొప్పి, వాంతులు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ విషయంపై స్థానికులు టీపీసీబీకి ఆన్‌లైన్ కంప్లైంట్లు నమోదు చేశారు.

అధిక సంఖ్యలో వచ్చిన కంప్లైంట్లపై త్వరిత చర్య తీసుకున్న టీపీసీబీ అధికారి రాజేంద్రప్రసాద్ గారు, తమ అసిస్టెంట్‌గా ఉన్న రాకేష్ డంప్ యార్డ్‌ను స్వయంగా సందర్శించి, వివరణాత్మక రిపోర్టు సమర్పించమని ఆదేశించారు. ఈ పర్యటన సందర్భంగా రాకేష్ గమనించిన ముఖ్య సమస్యలు ఇలా ఉన్నాయి:క్యాప్పింగ్ చేసిన ప్రాంతాల్లో మళ్లీ చెత్త వేయడం: ఇది దుర్వాసనకు ప్రధాన కారణంగా ఉంది. లీచింగ్ పాండ్‌లు: ఇవి కూడా దుర్వాసన వ్యాప్తికి కారణమవుతున్నాయి. పర్యటన ముగిసిన తర్వాత, రాకేష్ స్థానికులతో మాట్లాడుతూ, "ఈ సమస్యలపై వివరణాత్మక రిపోర్టు తయారు చేసి, సంబంధిత అధికారులకు సమర్పిస్తాను. త్వరలోనే శాశ్వత పరిష్కారాలకు చర్యలు తీసుకుంటామని" తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు ఉత్సాహంగా భాగస్వాములుగా పాల్గొన్నారు. వారి సహకారంతో మరిన్ని వివరాలు సేకరించబడ్డాయి.



# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పత్రాలను అందజేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ.సుధాకర్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ శాసనసభ సభాపతి , వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ మున్సిపల్ లోని వార్డు నెంబర్ 10 అనంతగిరిపల్లి కి సంబంధించిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ మున్సిపల్ లో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు నిర్మించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని మొదటి దశలో ఇండ్ల నిర్మాణలు దాదాపు పూర్తయ్యాయని ఇప్పుడు రెండవ దశకు సంబంధించిన మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో టౌన్ వైస్ ప్రెసిడెంట్ రెడ్యానాయక్, మాజీ కౌన్సిలర్ అంగోత్ దేవిరెడ్యానాయక్ , శ్రీనివాస్ ముదిరాజ్ , మల్లికార్జున్ గౌడ్ అనంతయ్య, రాజు నాయక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు



# "జియో స్టోర్" ను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 132 – జీడిమెట్ల డివిజన్ సుచిత్ర ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గాయత్రి మొబైల్స్ జియో స్టోర్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, తోకల నగేష్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్, కాలే గణేష్, విజయ్ హరీష్, బాల మల్లేష్, నల్ల ప్రసాద్, నల్ల వేణు, అరుణా రెడ్డి, శ్రీదేవి రెడ్డి, జయం చారి, డీజే రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఏటీసీలలో సాంకేతిక నైపుణ్యతతో కూడిన శిక్షణను అందించాలని అధికారులకు సూచించారు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఆధునాతన సాంకేతిక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏటీసీలో గల సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏటీసీలో శిక్షణ పొందుతున్న విద్యార్థినీ విద్యార్థులతో కావలసిన మౌలిక సదుపాయాలు, వివిధ సౌకర్యాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. శిక్షణ నిమిత్తం వచ్చిన విద్యార్థులకు ఆధునాతన సాంకేతికలో పట్టు సాధించే విధంగా విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఏటీసీలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. ఏటీసీలో ఫర్నిచర్ లేని పరిస్థితిని గ్రహించిన కలెక్టర్ విద్యార్థులకు సరిపోను కుర్చీలను సమకూరుస్తానని కలెక్టర్ తెలిపారు.

కలెక్టర్ సందర్శనలో భాగంగా ప్రిన్సిపాల్ నరేంద్ర బాబు ఏటిసి ఇంచార్జ్ ఎస్.ఎం. సరూఫ్, ఏటి సిబ్బంది ఉన్నారు.



# బాలుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన యోగ సభ్యులు

**తాండూరు,అక్టోబర్ 8 :**

ప్రాణంతక వ్యాధితో బాధ పడుతున్న బాలుడికి తాండూరు పతాంజలి యోగ అధ్యర్యంలో మానవత దృక్పధంతో రూ. 3000 నగదు చెల్లించారు. కొడంగల్ మండలం వడిచర్ల ఉరేనికి తండాకు చెందిన 5సంవత్సరాల బాబుకు అనారోగ్య సమస్య ఉన్నందున బుధవారం తాండూరులో డివిజన్ అధ్యక్షులు యోగ గురూజీ ప్రవీణ్ ఆధ్వర్యంలో బాలుడి తండ్రి శ్రీనివాస్ కు యోగ సభ్యుల సమక్షంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పతాంజలి యోగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆహ్లాదకర వాతావరణానికి అంకురార్పణం

### బిఆర్ఎస్ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చేతుల మీదుగా నూతన పార్క్ ప్రారంభోత్సవం

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ఎస్ఎన్డీపీ పనులతో ముంపు తీవ్రతను తొలగించి ఆహ్లాదకర పార్క్ ను ఏర్పాటుచేయడం సంతోషంగా ఉందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. బుధవారం 132 – జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్ లో 12.00 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటుచేసిన కాలనీ పార్క్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... గోదావరి హోమ్స్ కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయలు వెచ్చించి మౌలిక వసతులు కల్పించామని, రానున్న రోజుల్లో కూడా గోదావరి హోమ్స్ ను అన్నీ విధాలుగా అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తారా చంద్రారెడ్డి, డిప్యూటీ కమిషనర్ నరసింహ, డీఈ పాపమ్మ, టిపీవో మధు, వాటర్ వర్క్స్ మేనేజర్ శివ ప్రసాద్,గోదావరి హోమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమల రావు, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్, కాలే గణేష్, విజయ్ హరీష్, బాల మల్లేష్, అరుణా రెడ్డి, శ్రీదేవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గుంతలు పడ్డ రోడ్డుచెత్త తో పూడికలు

### గాజులరామారం మున్సిపల్ అధికారుల పని తీరు పై ఆశ్చర్య పోతున్న ప్రజలు

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**





రోడ్డు కు ఏర్పడ్డ గుంతలను మాములు గా అధికారుల మట్టితో పుడ్చడం పరిపాటి. కానీ గాజులరామారం మున్సిపాలిటీ సిబ్బంది ఇందుకు విరుద్ధం. గుంతల రోడ్డును చెత్త వేసి పూడికలు చేస్తూన్నారు. డంపు యార్డల్లో వేయాల్సిన చెత్తను గుంతల రోడ్లపై వేస్తూ అందరిని ఆశ్చర్యపరుస్తున్నారు. రోడ్డు వేయకుండా మట్టిని వేయడం దారుణం అని స్థానికులు ఆరోపిస్తున్నారు.

గాజులరామారం డివిజన్ రావి నారాయణ రెడ్డి నగర్ లో నాలా కోసం గుంతలను తవ్వి నాలను నిర్మించినంక ఆ గుంతలను పాడైన రోడ్డును మట్టితో పూడ్చకుండా సేకరించిన చెత్తను గుంతలలో రోడ్డుపై వెయ్యడం మన గాజులరామారం డివిజన్ మున్సిపల్ అధికారులకె ఆ ఘనత దక్కుతుందని అన్నారు. ఈ విషయాన్ని స్థానికులు ఇంజనీరింగ్ అధికారులను అడిగితే మాతో సహకరించండి అని స్థానికులతో అన్నారని స్థానికులు వాపోతున్నారు. ఈ రోడ్డును చూపెట్టి అధికారులు కాంట్రాక్టర్లు డబ్బులు గుంజుతారని ప్రజలు వాపోతున్నారు. అవినీతి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా పై స్థాయి అధికారులు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు.

# బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల ఫీజు బకాయలు విడుదల చేయాలి

బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు,సోమపంగు గోపి.

బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల ఫీజు బకాయలు విడుదల చేయాలి బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు సోమపంగు గోపి డిమాండ్ చేశారు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 08**



మునగాల:మండలపరిధిలో తాడ్వాయి గ్రామంలో ఓ ప్రకటనలో మాట్లాడారు.పేద ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలు ఉచిత విద్యను అందించేందుకు ప్రవేశపెట్టిన బెస్ట్ అవైలబుల్ పథకం ఫిజు బకాయిలు రాక పాఠశాలల యాజమాన్యం విద్యార్థులను పాఠశాలకు అనుమతించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు సోమపంగు గోపి అన్నారు.
పేద ఎస్సీ ఎస్టీ విద్యార్థులు చదువులకు దూరమయ్యే దుస్థితి నెలకొన్నది అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ పథకంలో పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు క్షమాపణ చెప్పాలి

- అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.
- ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి, పాతకోట్ల నాగరాజు మాదిగ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 8**



మునగాల:మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజుమాదిగ మాట్లాడుతూ, బీసీ సామాజిక వర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఉద్దేశించి దున్నపోతు అనే మాటను ఉపయోగించి మాట్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఇలాంటి అహంపూరిత వ్యాఖ్యల వల్ల దళితులు,బలహీన వర్గాల మధ్య దూరం పెరుగుతుందని అన్నారు. ఈ విషయాన్ని అర్థం చేసుకొని జరిగిన తప్పును సరిదిద్దుకునే విధంగా వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలకు ఇస్తున్న 42 శాతం రిజర్వేషన్లను మాదిగజాతి సంపూర్ణంగా స్వాగతిస్తుందని అన్నారు ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదటి నుండి బీసీలకు 50 శాతం వాటా రావాలని కోరుతుందని అన్నారు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల ఐక్యతను కోరుకుంటున్నామని అన్నారు. అగ్రకుల పేదలకు రిజర్వేషన్లు ఇవ్వడాన్ని స్వాగతించినట్లుగానే బీసీలకు ఇస్తున్న 42 శాతం రిజర్వేషన్లను సమాజంలోని అన్ని వర్గాలు స్వాగతించాలని పిలుపునిచ్చారు.
సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ గారి మీద జరిగిన దాడిని ఖండిస్తున్నామని అన్నారు. గవాయ్ దళితుడు కావడం వలనే కొన్ని ఆధిపతశక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని అందులో భాగంగానే చెప్పులతో దాడికి తెగబడే పరిస్థితికి వచ్చారని స్థానంలో ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారు ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు.

# అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలి

బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

ఇంజనీరింగ్ శానిటేషన్ ఐసిసిసి మెప్మా

డిఆర్ఎఫ్ విభాగాల అధికారులతో సమావేశం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బల్దియా లోని అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. బుధవారం ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఇంజనీరింగ్ శానిటేషన్ ఐసిసిసి మెప్మా డిఆర్ఎఫ్ విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ కన్స్ట్రక్షన్ డిమాలిషన్ కు సంబంధించి వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని బయో మిత నైజేషన్ కు సంబంధించి టెండర్ లు పూర్తి చేసి నిర్మాణాలు ప్రారంభించాలని, ఇంటీరియర్ రికార్డు ఫెసిలిటీ (ఐఆర్ఎఫ్)కోసం ఏజెన్సీ స్థల గుర్తింపు చేపట్టి టెండర్ ఆహ్వానించాలని ఎస్ ఈ నీ ఆదేశించారు.వాహన మరమ్మతుల లో జాప్యాన్ని నివారించాలని వాహనాలు దెబ్బతింటే వెంటనే సమాచారం అందజేసి మరమత్తులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా చూడాలని అవసరం మేరకు టెండర్ పిలిచి సిబ్బందిని నియామకం చేసుకొని వాహన మరమత్తుల లో పెండింగ్ లేకుండా చూడాలని, ఐ సి సి సి వారికి సూచనలు చేస్తూ కమర్షియల్, బల్క్ జనరేటెడ్ వేస్ట్ కు వాహనాలు ఏర్పాటు చేసి వారికి రూట్ మ్యాప్ ఇవ్వాలని మన వద్ద ఉన్న అన్ని స్వచ్ఛ ఆటో లకు రూట్ మ్యాప్ ఏర్పాటు చేసి చెత్త సేకరణకు ఇళ్లను కేటాయించి వాహన లకు ఆలారం ఏర్పాటు కూడా ఉండేలా చూడాలని సూచించిన సమయంలోనే చెత్త సేకరణ చేసేలా చూడాలని ట్రస్ఫర్ స్టేషన్ లకు ఆపరేషన్ %ఁ% మెయింటేనేన్స్ ఇంకా ఖరారు కాలేదని దాన్ని తీసివేసి టెండర్ పిలవాలని ప్రస్తుతం ఎవరైతే నిర్వహిస్తున్నారో వారిని సక్రమంగా నిర్వహించేలా ఆదేశించాలని చెత్త వాహనాలు వేవింగ్ (తూకం)జరగాలని ఇంజనీరింగ్ శానిటేషన్ విభాగాలు పరస్పరం సమన్వయం తో పని చేయాలని బాల సముద్రం లోగల కోకో పిట్ ను పునరుద్ధరించాలని ఇందుకు సంబంధించిన పవర్ కు చెందిన బిల్లులు మంజూరు జరిగేలా చూసి కొనసాగించేలా చూడాలని కోకో పిట్ ఉత్పత్తులను విక్రయించడానికి గల అన్ని అవకాశాలను పరిశీలించి విక్రయించేలా చూడాలని రెండు సార్లు అటెండెన్స్ నమోదు చేసే పారిశుధ్య సిబ్బంది హాజరు తోపాటు నాలుగు సార్లు అటెండెన్స్ నమోదు చేసే సిబ్బందిని వేరు వేరు గా స్ట్రీమ్ లైన్ చేయాలని బయో మెట్రిక్ అటెండెన్స్ నమోదు తీరు గానే వేతనాలు చెల్లించాలని సిబ్బంది పనులలో నిమగ్నమై ఉంటారని సంబంధిత జవాన్లు వారి వద్దకే వెళ్లి హాజరు వేసేలా చూడాలని వివిధ చెత్త తరలింపు చేసే వాహనాల డ్రైవర్ ల అటెండెన్స్ కూడా నమోదు చేయాలని మెప్మా వారికి నిర్వహణ కోసం పెట్రోల్ బంక్ కేటాయించడం జరిగిందని అట్టి నిర్వహణ పురోగతిని కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ ఎస్ ఈ సత్యనారాయణ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డి ఎఫ్ ఓ శంకర్ లింగం డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈఈ లు డిఈ లు తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో రెండవ రోజు వాకర్స్ కు అవగాహన

**దేవరకొండ నీలగిరి వార్త**

నిత్యం ఉదయం గంటపాటు నడక వ్యాయామం చేయాలని నడక ద్వారా అనేక రోగాలు నయం చేసుకోవచ్చని లయన్స్ క్లబ్ మిత్ర దేవరకొండ అధ్యక్షులు ఇడం రాములు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ జి.కే.సింగ్ ఆదేశాల మేరకు తొమ్మిది రోజుల అవగాహన కార్యక్రమాలలో భాగంగా రెండవ రోజు స్థానిక ముదిగొండ రోడ్డులో గల వాకర్స్ గ్రౌండ్లో వాకర్స్కు అవగాహన కల్పించారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం శ్రమించి ఆయుష్షును పొందాలని తెలిపారు. ప్రెసిడెంట్ ఇడం రాములు, ఈ కార్యక్రమంలో సెక్రెటరీ మాకం చంద్రమౌళి, డిసి పగిడిమర్రి రఘురాములో, డాక్టర్ పి జె శాంసన్, చెరుపల్లి యల్లయ్య, చిలుకూరి కాశీనాథ్, గందె పురుషోత్తం, ఫంగ శ్రీను, తాడిశెట్టి గిరిధర్, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.




# రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి నివాళులు అర్పించిన పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

బుధవారం తుంగతుర్తి లో మాజీ మంత్రి, దివంగత మహా నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి, వరూధిని దేవి చిత్రపటాలకు నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించి వారి కుమారుడు యువ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కి ప్రగాడ సానుభూతిని తెలియజేసిన పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్, కలకోట లక్ష్మయ్య, పబ్బతి వేణుమాధవ్, శ్రీరంగం రాము, షక్కర విజయ్ లు పాల్గొన్నారు.



# చిన్నారులను ఆశీర్వదించిన తాజా మాజీ సర్పంచ్

**నాంపల్లి నీలగిరి వార్త అక్టోబర్ 08:**

మండలంలోని దామెర గ్రామానికి చెందిన బత్తుల శ్రీను రజిత కుమార్తె కీర్తన నూతన పట్టు వస్త్రాలంకరణ మహొత్సవము బుధవారం భారతి గార్డెన్ మర్రిగూడలో జరిగిన ఈ కార్యక్రమానికి తాజా మాజీ సర్పంచ్ దామెర యాదగిరి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కోరె సత్తయ్య నరసింహ బత్తుల వెంకటయ్య, దామెర వెంకన్న గణేష్ సహదేవ్, పూదరి నరసింహ యాదయ్య అంజి, దాసరి లక్ష్మణ్ నక్క రవీందర్ బచ్చనబోయిన నగేష్ అనీలు ఊరిపక్క స్వామి ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రాజశేఖరం తదితరులు పాల్గొన్నారు.



# జనవాసాలా మధ్య బాణా సంచా దుకాణాలు పెడితే చర్యలు

**తాండూరు, అక్టోబర్ :**

జనవాసాలా మధ్య బాణా సంచా దుకాణాలు పెడితే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ యాదగిరి హెచ్చరించారు. రాబోయే దీపావళి పండుగ సందర్భంగా బాణా సంచా దుకాణాలను నిబంధన మేరకు అనుమతి పొంది ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసే యజమానులతో సమావేశం నిర్వహించారు. పట్టణంలో నివాస ప్రాంతాల్లో బాణా సంచ దుకాణాలను ఏర్పాటు చేయడానికి వీలు లేదని స్పష్టం చేశారు. ఎక్కడైనా ఒకే చోట అన్ని బాణాసంచా ( టపాకుల) దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. జనవాసాల మధ్య ఏర్పాటు చేస్తే నిబంధన మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లైసెన్సును పొందడానికి ముందు నిబంధన మేరకు ఎన్.ఓ. సీ లనుపొందాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో మేనేజర్ నరేందర్ రెడ్డి, ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్లు ఉమేష్ కుమార్, వెంకటయ్య, వ్యాపార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు సన్మానం

కరాటే లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన విద్యార్థులకు సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన దేవరకొండ పట్టణానికి చెందిన పున్న శ్రీజన్, మాకం అఖిల్ , తూటిక జయ సాయి కార్తీక్ లతో పాటు మాస్టర్ చైతన్యను లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గ్రంథాలయంలో ఘనంగా సన్మానించి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ ఇడం రాములు మాట్లాడుతూ ఇది దేవరకొండ పట్టణంలో చరిత్ర అని దేవరకొండ విద్యార్థులు ఇంటర్నేషనల్ స్థాయిలో రాణిస్తున్న విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులకు మాస్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ మాకం చంద్రమౌళి, డిసి పగిడిమర్రి రఘురాములు,లయన్స్ చేపూరి భీష్మాచారి, శ్రీరామోజు శ్రీనివాస చారి, చేరుపల్లి యల్లయ్య, చిలుకూరి కాశీనాథ్, శారద పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ లు అన్నారు. బుధవారం నాడు విద్యానగర్ లో రక్షా హాస్పిటల్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రానికి వైద్యం కోసం గ్రామాలనుండి వచ్చే వారికి నాణ్యత గల వైద్యం తక్కువ ఖర్చుతో ఇవ్వాలని అన్నారు. హైదరాబాదుకు వెళ్ళవలసిన అవసరం లేకుండా అన్ని రకాల వైద్య సేవలను సూర్యాపేటలో అందే విధంగా వైద్యులు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కేంద్రం వైద్యరంగంలో వేగంగా విస్తరిస్తుందని అనేక వైద్య పరీక్షలు స్థానికంగా చేయడమే ఇందుకు నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రక్షా హాస్పిటల్ నిర్వాహకులు చింతరెడ్డి వినీల పాపిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, వైద్యులు డాక్టర్ రంగారెడ్డి ,డాక్టర్ ప్రమీల నాయక్,డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్,డాక్టర్ ఆనంద్ దాంగ్డె,డాక్టర్ రమేష్ నాయక్,, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ యశ్వంత్ కుమార్, డాక్టర్ రేఖ, యామా ప్రభాకర్, బైరు వెంకన్న,తోట శ్యామ్ ప్రసాద్, పలువురు నాయకులు పాల్గొన్నారు



# పీపుల్ సర్వీసెస్ చారిటబుల్ ట్రస్ట్ ను సందర్శించిన జక్కిడి రఘువీర్ రెడ్డి

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 8):**

మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ లో పీపుల్ సర్వీసెస్ చారిటబుల్ సంస్థను నిర్వహిస్తున్న సారిక ఆహ్వానం మేరకు వారి ఇంట్లో ఏర్పాటు చేసిన టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన మన్సూరాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యువనాయకడు జక్కిడి రఘువీర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిరుపేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న సారిక ని, వారి సేవను ఆయన దృష్టికి తీసుకువచ్చిన కేకేఎల్ గౌడ్ ని ప్రత్యేకంగా అభినందిస్తూ,, ఆయన వంతు సహకారంగా జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున టైలరింగ్ శిక్షణ ఇచ్చే ట్రైనర్ కు అయ్యే ఖర్చులు ఇస్తానని అలాగే టైలరింగ్ నేర్చుకొని దాన్ని వృత్తిగా మార్చుకునే వారందరికీ ఉచితంగా కుట్టు మిషిన్లను పంపిణీ చేస్తామని తెలపడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ప్రతీ కాలనీలో నిర్వహించే ఏర్పాటు చేస్తామని, ఎవరైనా మహిళల ఉపాధి మరియు అభ్యున్నతి కోసం ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నట్లైతే వారి దృష్టికి తీసుకురావాలని, వారికి జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కడారి వెంకటేష్, నాగేంద్ర చారి, దేవేందర్, కృష్ణ, సంతోష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఎంపిటిసి అభ్యర్థిగాఅవకాశం కలిపిస్తే కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటా

**నాంపల్లి నీలగిరి వార్త అక్టోబర్ 08:**



స్థానిక ఎంపిటిసి దామెర నేరళ్ళపల్లీ బిసి రిజర్వుడు కావడంతో దామెర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడారి పెద్దులు యాదవ్ కుపార్టీ అవకాశం కలిపిస్తే ఎంపీటీసీ అభ్యర్థిగాఉంటానని ఆయన అన్నారు.

# ఎల్లారెడ్డి పెద్ద చెరువు వద్ద వర్ధ నష్టాన్ని పరిశీలించిన కేంద్ర బృందం

**నీలిగిరి వార్త ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని పెద్ద చెరువు కింద ఉన్న వరి పంటలు భారీ వరదలకు ముంపునకు గురయ్యాయి. కేంద్ర వరద విపత్తు బృందం సభ్యులు బుధవారం సాయంత్రం వచ్చి ఈ పంటలను పరిశీలించారు. చెరువు కట్టపై నుంచి వరద ముంపును బృందం పరిశీలించింది. వారి వెంట జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వన్ కూడా ఉన్నారు. అక్కడి నుంచి బృందం నాగిరెడ్డిపేట మండలంలో నిజాంసాగర్ బ్యాక్ వాటర్ వల్ల ముంపునకు గురైన పంటలను పరిశీలించేందుకు వెళ్లారు. అంతకుముందు బొగ్గు గుడిసె, తెగిన కళ్యాణివాగు ప్రాజెక్టును కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు ఈకేవైసి తప్పనిసరి ఎంపీడీవో అతినారపు ప్రకాష్

**నీలగిరివార్త ఎల్లారెడ్డి:**

ఎల్లారెడ్డి: ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డులు ఉన్న కూలీలు తప్పనిసరిగా ఈకేవైసి చేయించుకోవాలని ఎల్లారెడ్డి ఎంపీడీవో అతినారపు ప్రకాష్ సూచించారు. మండలంలోని 31 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 9,769 మంది ఉపాధి హామీ కూలీలకు జాబ్ కార్డులు ఉన్నాయి. ఇప్పటివరకు 3,152 మంది మాత్రమే ఈకేవైసి చేయించుకున్నారు. మిగిలిన జాబ్ కార్డు కూలీలు వారం రోజుల్లోగా తమ గ్రామ పంచాయతీలలోని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, మెట్ల వద్ద ఈకేవైసి నమోదు చేయించుకోవాలని ఆయన ఆదేశించారు.





# కలర్ డబ్బా ఉంటేనే లోపలికి ఎంట్రీ...!

**వేములవాడ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్వాహకుల వింత పనిష్మెంట్**

**లేటుగా ఆలస్యంగా వచ్చారన్న సాకుతో విద్యార్థులపై వింత శిక్షలు**

**ఉపాధ్యాయుల తీరుపై ముక్కున వేలేసుకుంటున్న తల్లిదండ్రులు**

**జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు..**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో జరిగిన ఓ విచిత్ర ఘటన ఇప్పుడు సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు లేటుగా వచ్చిన విద్యార్థులకు 'కలర్ డబ్బా తీసుకువస్తేనే లోపలికి అనుమతి' అనే వింత పనిష్మెంట్ విధించడం తల్లిదండ్రులను ముక్కున వేలేసుకునేలా చేసింది. దసరా, బతుకమ్మ సెలవులు ముగిసిన తరువాత విద్యార్థులు పాఠశాలకు తిరిగి చేరుకోవడం ప్రారంభించారు. అయితే కొంతమంది విద్యార్థులు ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం లేమి లేదా ఇతర కారణాలతో కాస్త ఆలస్యంగా మంగళవారం స్కూల్‌కి చేరుకున్నారు. ఈ విషయం ప్రిన్సిపల్ దృష్టికి వెళ్లగానే, "లేటుగా వచ్చిన ప్రతి ఒక్కరు పాఠశాల ఎదుట ఉన్న షాపులో కలర్ డబ్బా కొనుక్కొని వస్తేనే లోపలికి ప్రవేశం ఉంటుంది" అని ఆదేశించినట్టు సమాచారం. విద్యార్థులు అయోమయంలో పడగా, తల్లిదండ్రులు ఈ వింత ఆదేశంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకి బోధించాల్సిన గురువులు ఇలాంటి పనిష్మెంట్‌లు ఇస్తే ఎలా?" అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రుల సహాయంతో కలర్ డబ్బాలు కొనుక్కొచ్చి స్కూల్‌లోకి ప్రవేశించారు. ఇదే సమయంలో పాఠశాల ఎదుట ఉన్న షాపులో ఒక్కసారిగా కలర్ డబ్బాల డిమాండ్ పెరగడంతో స్థానికులు ఆశ్చర్యపోయారు ఈ ఘటన వెలుగులోకి రాగానే స్థానిక విద్యార్తి సంఘులు తీవ్రంగా స్పందించాయి. విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసే విధంగా, ఆర్థికంగా బలహీన వర్గాల విద్యార్థులపై ఇలాంటి శిక్షలు విధించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "విద్యార్థులపై అనవసర ఒత్తిడి తీసుకువస్తున్న ప్రిన్సిపల్, ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని " విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ మరియు వెల్ఫేర్ శాఖ అధికారులు ఈ వ్యవహారంపై విచారణ జరపాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# కులగణ సర్వేలో బీసీ జనాభా 56.33 శాతం తేలిన దృష్ట్యా, 42 శాతం రిజర్వేషన్లకు కోర్టు అనుమతి ఆశాభావం వ్యక్తం

**బీసీలకు కోర్టులో తప్పకుండా న్యాయం జరుగుతుంది**

**బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు పొలాస నరేందర్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రెండవ బై-పాస్ రోడ్డులో గల ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ఆధ్వర్యంలో బీసీ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ,అఖిలపక్షం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి బీసీలకు స్థానిక ఎన్నికల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, గవర్నర్, రాష్ట్రపతి, కేంద్రం ఆమోధంకై పంపిన రెండు బీసీ బిల్లులు పెండింగ్లో ఉండటంతో, పంచాయతీరాజ్, పురపాలక చట్టాలను సవరించి, ఆర్డినెన్స్ ఆమోధంకై గవర్నర్ కు పంపిన బిల్లులు పెండింగ్ ఉండడంతో,రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలు 42 శాతం బీసీ రిజర్వేషన్లతో నిర్వహించుటకు గాను,సుప్రీం కోర్టు 2011 లో రిజర్వేషన్లు మొత్తం 50 శాతం మించరాదని తీర్పు ఇచ్చినందున, బీసీ జనాభా 56.33 శాతానికి పెరిగిన దృష్ట్యా,సుప్రీం కోర్టు రిజర్వేషన్ల పరిమితిని పెంచుతూ జీవో 9 ద్వార ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని నరేందర్ అన్నారు ఈ రోజు హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై న్యాయ మూర్తులు విచారణ జరిపి మల్లీ రేపటికి వాయిదా వేసినట్లు ప్రకటించారని నరేందర్ అన్నారు బీసీ రిజర్వేషన్లు రేపటి కోర్టు విచారణలో బీసీలకు అనుకూలంగా తీర్పు వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నామని, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జరిపిన సమగ్ర కుటుంబ కులగణన సర్వేలో బీసీ జనాభా 56.33 శాతం తేలినందున,అసెంబ్లీలో రాజకీయాలకు అతీతంగా,అఖిలపక్షం ఏకగ్రీవంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లకు ఆమోదం తెలిపినందున, బీసీ బిల్లులు గవర్నర్ వద్ద,రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉన్నందున, కోర్టు జీవో 9 నీ సమర్థించింది రిజర్వేషన్లకు ఆమోదం తెలుపుతుందన్న సంపూర్ణ విశ్వాసం ఉందని నరేందర్ అన్నారు. సమావేశంలో బీసీ సాధికారిత సంఘం జిల్లా





నేతలు మారం కుమార్,తుపుకారీ సత్యయ్య,ఉయ్యాల భూమయ్య,సిహెచ్. రామస్వామి గౌడ్, ఎట్టెం సాయి కృష్ణ,పిప్పారి సంతోష్,బుర్ర శ్రీను, కూసం రాజు,ఉయ్యాల సత్యయ్య,కొప్పుల స్వామి,ముద్రకొల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజల్లో ఎండగడతాం

## మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

## మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగేయ, కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీంద్రరావు, మాజీ శాసనసభ్యులు సుంకి రవిశంకర్,వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు." కాంగ్రెస్ బాకీ కార్డు " ను సిరిసిల్ల తెలంగాణ భవన్ లో విడుదల చేసిన బోయినపల్లి వినోద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ మోసాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి ప్రజల్లో ఎండగడతామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.

బుధవారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్ లో " కాంగ్రెస్ బాకీ కార్డు " ను వినోద్ కుమార్ విడుదల చేశారు.ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు పూర్తి కావస్తున్నా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దాదాపు 420 హామీలను ఇచ్చిందని, హామీల అమలు కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని, ప్రశ్నించాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కానీ ఇతర ఎలాంటి ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకులను, ప్రజా ప్రతినిధులను నిలదీసేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని వినోద్ కుమార్ సూచించారు కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంటి యజమాని అనుమతి తీసుకుని ప్రతి ఆడబిడ్డకు, వారి కుటుంబ సభ్యులకు వివరించి కాంగ్రెస్ మోసాలను ఎత్తిచూపుతామని వినోద్ కుమార్ తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజల్లో వెళ్లి ఓటు అడిగే పరిస్థితి కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేకుండా పోతుందని వినోద్ కుమార్ పేర్కొన్నారు. వచ్చే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తిరస్కరించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని వినోద్ కుమార్ తెలిపారు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతి ఇంట్లో ఆడబిడ్డకు రూ.. 2,500 ఇస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా నయా పైసా ఇవ్వలేదని, ఈ లెక్కన ప్రతి ఆడబిడ్డకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.55,000 బాకీ పడిందని వినోద్ కుమార్ తెలిపారు. వృద్ధులకు అదనంగా 2000 రూపాయలు పెన్షన్ ఆధారంగా ఇస్తామని చెప్పి ఇవ్వలేదని ఈ లెక్కన ఒక్కొక్క వృద్ధునికి 44 వేల రూపాయలు బాకీ పడ్డారని, ఒకొక్క వికలాంగునికి 44 వేల రూపాయలు బాకీ పడ్డారని, ప్రతి ఇంటికి తులం బంగారం బాకీ పడ్డారని వినోద్ కుమార్ వివరించారు.

నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగులు ఇస్తామని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం






చేశారని, జెఏసి చైర్మన్ గా ఉన్న కోదండరాం ఎందుకు ప్రశ్నించడం లేదని ఆయన అన్నారు. ఉద్యోగ ఖాళీల లెక్కలు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన పరీక్షల ఫలితాలు ఇప్పుడు వస్తే ఆ ఉద్యోగాలు లెక్కలు కూడా కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకుంటున్నదని వినోద్ కుమార్ అన్నారు. రైతు బీమా, రైతు భరోసా అమలు జాడ లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ప్రవీణ్, మాజీ లైబ్రరీ చైర్మన్ శంకరయ్య, సెస్ చైర్మన్ చికల రామారావు, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, సెస్ డైరెక్టర్లు శ్రీనివాసరావు ,నారాయణరావు, లక్ష్మీనారాయణ,హరిచరణ్రావు, మాజీ జడ్పీ చైర్మన్ అరుణ, మాజీ మున్సిపల్ చైర్మన్ కళా చక్రపాణి, మనోహర్ రెడ్డి,వివిధ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డికి సంబంధించిన మొదటి కేసు విజయవంతంగా నిర్వహించిన యశోద హాస్పిటల్" - యశోద హాస్పిటల్ డాక్టర్ వినయ్ కుమార్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తక్కువ ఖర్చుతో ఎక్కువ బాధ లేకుండా తొందరగా తన పనులు తాను చేసుకునే విధంగా వ్యాధిని నయ చేయడం జరిగిందని కామారెడ్డికి సంబంధించిన మొదటి కేసులో విజయం సాధించినట్లు సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి చెందిన డాక్టర్ వినయ్ కుమార్ అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో సికింద్రాబాద్ క్లినిక్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాకు చెందిన సుమలత అనే ఉపాధ్యాయురాలకు రక్తనాళాల వ్యాధి తో నడుము నొప్పి రాగా ఆ వ్యాధిని ఇంజక్షన్ ద్వారా విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సికింద్రాబాద్ క్లినిక్ సెంటర్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో ఆసుపత్రులు తిరిగినా చికిత్స జరగని సుమలతకు ఆ నడుము నొప్పి వ్యాధి నయం కాలేదని తమ ఆసుపత్రికి రాగా తమ ఆసుపత్రిలో వ్యాధిని గుర్తించి మెరుగైన వైద్యం అందించి నాలుగు రోజులలో యధావిధిగా ఆమె విధులు ఆమె నిర్వహించుకునే విధంగా చేయడం జరిగిందన్నారు. ఇది ముఖ్యంగా రక్తనాళాల్లో చీలిక ఏర్పడినప్పుడు ఈ నడుము నొప్పి వ్యాధి రావడం జరుగుతుందన్నారు. దీనిని మొదట్లోనే గుర్తిస్తే పెద్దగా ఖర్చు లేకుండానే మందుల ద్వారా నయం చేయడం జరుగుతుందని, రోగులు వ్యాధిని గుర్తించే విషయంపై జాగ్రత్తలు వహించాలన్నారు. తాను గత 20 సంవత్సరాలుగా బెంగళూరులో వైద్యం చేయడం జరిగిందని గత ఆరు నెలలుగా సికింద్రాబాద్లోని యశోద ఆసుపత్రిలో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి ఎక్కువగా నిలబడి ఉండడం, ఎక్కువగా కూర్చుని విధులు నిర్వహించే వారికి ఈ వెన్నుపూస వ్యాధి రావడం జరుగుతుందని, దీనిని మొదట్లో గుర్తించి వైద్యం చేయించుకోకపోతే తెల్ల కణాలలో ఏర్పడిన చిలుక కింది వరకు




వచ్చి కాళ్లు పడిపోయే ( పక్షవాతం ) అవకాశం ఉంటుందని, అంతేకాకుండా కాళ్లకు నల్లటి మచ్చలు పుండ్లు అయ్యే అవకాశం ఉంటాయన్నారు. ప్రతి నెల కామారెడ్డిలో రెండవ బుధవారం అందుబాటులో ఉండడం జరుగుతుందన్నారు.

వైద్యం చేయించుకున్న సుమలత మాట్లాడుతూ..ఈ వ్యాధి అర్థంకాక వెన్నుపూస రావడంతో కిడ్నీ డాక్టర్ను, హార్ట్ డాక్టర్ను నాలుగు రకాల డాక్టర్లను కలిసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ఆ తర్వాత నాలుగు నెలల క్రితం సికింద్రాబాద్ లోని ఆసుపత్రికి వెళ్లడం జరిగిందని అక్కడ తనకు ఇంజక్షన్ ద్వారా వ్యాధి నిర్ణయం చేయడం జరిగిందన్నారు. ఈ వ్యాధి నయం కావడానికి వేరే ఆసుపత్రిలో ఖర్చు 7 లక్షలకు పైగా చెప్పారని, ఈ యశోద ఆసుపత్రిలో ఈ ఇంజక్షన్ ద్వారా నాలుగు లక్షల లోనే పూర్తిగా వ్యాధి నయమైందన్నారు. నాలుగు రోజులలో యధావిధిగా నా పనులు నేను చేసుకుంటున్నాను అన్నారు. యశోద ఆసుపత్రికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆమె తెలిపారు.

# ఉచిత ఫైబ్రోసిస్ స్కాన్ శిబిరానికి విశేష స్పందన - డాక్టర్. కె.మనోహర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మనోహర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించిన ఫైబ్రోసిస్ స్కాన్ పరీక్షకు విశేష స్పందన లభించిందని దీని ద్వారా కాలేయం ఆరోగ్య పరిస్థితిని ఖచ్చితంగా అంచనా వేయవచ్చని, ముఖ్యంగా కొవ్వు,కాలేయ వ్యాధి సిర్రోసిస్ మద్యపానం వల్ల వచ్చే కాలేయ సమస్యలు ఊబకాయం క్రానిక్ హెపటైటిస్ బి అండ్ సి, ఇతర కాలేయ సమస్యలను గుర్తించడానికి ఈ పరీక్ష ఉపయోగ పడతాయని ఈ పరీక్షను ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు మద్యపానం అలవాటు ఉన్నవారు ఫ్యాటీ లివర్ సమస్య, ఊబకాయంతో బాధపడుతున్నవారు తప్పక చేయించుకోవాలని డాక్టర్.కె.మనోహర్ హాస్పిటల్ నందు ఈ పరీక్ష పూర్తి ఉచితంగా చేయడం జరుగుతుందని పత్రికల ద్వారా తెలియజేయడంతో టెక్నీషియన్లు ఎం.డి.సిరాజ్ అన్వర్, తరుణ్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 120 మంది పేషంట్లు పాల్గొన్నట్లు డాక్టర్. కె.మనోహర్ ఒక ప్రకటనలో తెలియజేస్తూ, వైద్య శిబిరం సక్సెస్ కావడానికి సహకరించిన పాత్రికేయమిత్రులకు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు అని అన్నారు.

# 69వ వరంగల్ జిల్లా స్థాయి పాఠశాల క్రీడలను ప్రారంభించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

69వ వరంగల్ జిల్లా స్థాయి పాఠశాల క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమం వరంగల్ ఓ సిటీ స్టేడియంలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా ముఖ్య అతిథిగా హాజరై, క్రీడలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ:"విద్యతో పాటు క్రీడలలోనూ రాణించడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సహనశక్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు క్రీడలలో పాల్గొని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని వరంగల్ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చే విధంగా క్రీడలలో రాణించాలని తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాలని, ప్రభుత్వం మీకు అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు.

జిల్లా నలుమూలల నుండి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొంటున్నారు. కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, ఖోఖో తదితర క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, జిల్లా యువజన క్రీడల అధికారిని సత్యవాణి, జిసిడిఓ ఫ్లొరెన్స్, డిసిఇబి కార్యదర్శి కృష్ణమూర్తి, జిల్లా పాఠశాల క్రీడల కార్యదర్శి సోనబోయిన




సారంగపాణి, జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పాక శ్రీనివాస్, అధ్యక్షులు మన్నెం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జలగం రఘువీర్, కోశాధికారి వెంకటేశం, రిటైర్డ్ పిఈటి చెన్నబోయిన రామదాసు, పీజీహెచ్ఎం రాజుబోయిన బిక్షపతి, హనుమకొండ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి కుమార్, అండర్ 19 ఎస్ జిఎఫ్ సెక్రెటరీ నరేడ్ల శ్రీధర్, వరంగల్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ముదిగొండలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహణ

**ముదిగొండ, అక్టోబర్ 8, నీలగిరి వార్త.**

ముదిగొండ రైతు వేదికలో మంగళవారం ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రత్యేకాధికారి మహేష్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, నియమాలు పాటిస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీతా ఎలిజబెత్, ఎంపీడీవో శ్రీధర్ స్వామి, ఎంపీఓ కిషోర్, సూపరింటెండెంట్ భాస్కరరావు పాల్గొన్నారు.






# ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్ల పరిశీలన.**

**లక్నెపల్లి పోలింగ్ కేంద్రాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్**

**మోడల్ ఇందిరమ్మ పరిశీలన.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ జిల్లాలోని నర్సంపేట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సామాగ్రి, రిటర్నింగ్, సహాయ అధికారి స్వీకరణ గదులను, జనరల్ అబ్జార్వర్, వ్యయ పరిశీలకుల గదులు, ఎన్నికల సిబ్బంది, తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరగాలని, నామినేషన్ల స్వీకరణకు సంబంధించి తీసుకోవలసిన భద్రతా చర్యలు, పాటించాల్సిన విధానాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై సమీక్షించారు. ఏలాంటి పొరపాట్లు, ఆలస్యం లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పక్కగా జరగాలని, భద్రతాపరంగా పోలీస్ విభాగంతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ ప పాఠశాలలో ఏర్పాటుచేసిన మూడు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి



పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ర్యాంపులు, దివ్యాంగులు వృద్ధుల కోసం అవసరమైన సదుపాయాలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఓటర్ సురక్షిత వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకొనేలా వాతావరణం కల్పించాలని అధికారులను కోరారు. నర్సంపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, ఆర్డీఓ ఉమారాణి ఎంపీడీవోలు శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

# వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్ అభివృద్ధి ల్యాండ్ పూలింగ్ పై రైతులతో కుడా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్ ఐ ఆర్ ఆర్ పరిధిలో పట్టా అసైన్డ్ భూముల అభివృద్ధి కోసం ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో భూములు సేకరించుటకు సంబంధించిన చర్చలు ఈరోజు కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కుడా సమావేశ మందిరంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆరేపల్లి గ్రామానికి చెందిన రైతులతో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు , కుడా వైస్ చైర్మన్ ఛాహత్ బాజ్ పాయ్ , పీవో అజిత్ రెడ్డి రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు ప్రొజెక్టర్ సాయంతో ఇన్నర్ రింగ్ రోడ్ (%×==%) వచ్చే ప్రాంతాలను చూపిస్తూ, ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో జరిగే అభివృద్ధి, దాని ప్రయోజనాలను అధికారులు వివరించారు. రైతుల్లో నెలకొన్న అనుమానాలు, భయాలు తొలగించే విధంగా సవివరంగా అవగాహన కల్పించారు ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, "రైతుల నుండి సేకరించే భూములను న్యాయమైన విధానంలో అభివృద్ధి చేస్తాం. ప్రతి రైతుకు నష్టం కాకుండా లాభం చేకూరేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం" అని హామీ ఇచ్చారు.రైతులు కూడా సానుకూలంగా స్పందించి, నిర్ణయం తీసుకునేందుకు కొంత సమయం కావాలని కోరారు.



# మాజీ డిప్యూటీ మేయర్ సంవత్సరికం లో పాల్గొన్న

**- చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ పెరుకవాడ ప్రాంతానికి చెందిన మాజీ డిప్యూటీ మేయర్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు కి.శే.. ఎంబాడీ రవీందర్ సంవత్సరికం సందర్భంగా నేడు ఆయన నివాసానికి చేరుకొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే వెంట నగర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కరాటే ప్రభాకర్ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్ల పరిశీలన.**

**లక్నెపల్లి పోలింగ్ కేంద్రాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్**

**మోడల్ ఇందిరమ్మ పరిశీలన**

**వరంగల్ జిల్లా/నర్సంపేట: 8 అక్టోబర్ 2025**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ జిల్లాలోని నర్సంపేట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సామాగ్రి, రిటర్నింగ్, సహాయ అధికారి స్వీకరణ గదులను, జనరల్ అబ్జార్వర్, వ్యయ పరిశీలకుల గదులు, ఎన్నికల సిబ్బంది, తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు.

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరగాలని, నామినేషన్ల స్వీకరణకు సంబంధించి తీసుకోవలసిన భద్రతా చర్యలు, పాటించాల్సిన విధానాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై సమీక్షించారు. ఏలాంటి పొరపాట్లు, ఆలస్యం లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పక్కగా జరగాలని, భద్రతాపరంగా పోలీస్ విభాగంతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ ప పాఠశాలలో ఏర్పాటుచేసిన మూడు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ర్యాంపులు, దివ్యాంగులు వృద్ధుల కోసం అవసరమైన సదుపాయాలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఓటర్ సురక్షిత వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకొనేలా వాతావరణం కల్పించాలని అధికారులను కోరారు. నర్సంపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, ఆర్డీఓ ఉమారాణి ఎంపీడీవోలు శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

# పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం కళాశాల ప్రిన్సిపాల్ ఏ భూజేందర్ రెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

స్వచ్ఛత ఈ సేవ వారోత్సవాలు అక్టోబర్ 2 నుండి 8 అక్టోబర్ 2025 వరకు ముగింపు సందర్భంగా ఏవివి కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ పై అవగాహన పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. మహాత్మా గాంధీ ఆశయాల మేరకు కేంద్ర ప్రభుత్వం గాంధీ జయంతి నుండి వారం రోజులు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం ద్వారా సమాజంలో ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించాలని అందులో భాగంగా ఏ వివి కళాశాలలో విద్యార్థులు శ్రమదానంతో కళాశాల చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన చుట్టూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉన్నప్పుడే మనకు ఆరోగ్యవంతమైన %ఖ% జీవితము లభిస్తుందని కావున ప్రతి ఒక్కరు పరిశుభ్రతపై దృష్టి చారించాలని అన్నారు ,అలాగే కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ చుట్టూ పరిసరాలు ఆరోగ్యంగా ఉండాలని అందులో మనం ఉండాలని అనే నానుడి %వ% ప్రకారం మనం శుభ్రంగా ఉంటూ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉన్నప్పుడే మనకు ఆరోగ్యం మైన సమాజంలో ఉంటామని లేనియెడల మన ఇల్లు మాత్రమే శుభ్రంగా ఉండి పరిసర ప్రాంతాలు అపరిశుభ్రత తో ఉంటే అది అనారోగ్యాలకు దారితీస్తుందని కావున ప్రతి ఒక్కరూ మనము మన చుట్టుప్రక్కల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ముఖ్యంగా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ప్రజలకు ఈ విషయంలో అవగాహన కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ గోపి, సీనియర్ వాలంటీర్లు దేవిశ్రీప్రసాద్,సాత్విక్, నవ్య, ఉదయశ్రీ, మిన్ను, సాయి హర్షిత్ ,భారత్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి దరకాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటనే ఆర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి నర్సంపేట ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజన్లోని 6 మండలాల తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి ఎంత మందికి నోటీసులు ఇచ్చారు క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్టయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ.. వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్డీఓ ఉమారాణి, తహశీల్దార్లు రవిచంద్ర రెడ్డి రాజేశ్వరరావు, రాజ్ కుమార్, అబిడ్ అలీ, రమేష్, కృష్ణా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు తో ఆర్ట్స్ కాలేజీ ఎం ఓ యు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ట్రైనింగ్ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకుతో మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ ఎం ఓ యు చేయడం జరిగినది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ ఎం ఓ యు ద్వారా ఆర్ట్స్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు నగరంలో హనుమకొండ పోస్ట్ ఆఫీస్ లలో పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా ఇంటర్షిప్ పొందే అవకాశం కలుగుతుంది. భారత ప్రభుత్వంతో ఆమోదింపబడ్డ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ డిహెచ్ఎస్ హనుమకొండ బ్రాంచ్ ద్వారా ఈ ట్రైనింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు ఇంటర్న్షిప్ సర్టిఫికెట్ కూడా అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ ఎల్. జితేందర్, వైస్ ప్రిన్సిపల్ ఎస్ఎం రెహమాన్ తో పాటు ఫిజిక్స్ ఇంచార్జ్ డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ ఏ సరిత, డాక్టర్ బి సరిత, డాక్టర్ ప్రశాంత్ డాక్టర్ గిరి పాల్గొన్నారు.




# ఓటు చోరీ పై ఉద్యమిదాం

## - ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం
## - కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తూర్పుకోట కొండా దంపతుల ఆదేశానుసారం పీసీసీ పిలుపులో భాగంగా బీజేపీ ఓట్ల దొంగతనానికి వ్యతిరేకంగా ఏఐసీసీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా 37వ డివిజన్ తూర్పు కోట హనుమాన్ సెంటర్, జంక్షన్ లో ఓట్ల చోరీ, సంతకాల సేకరణ కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు బోయిని దూడయ్య అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.

ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ పాల్గొని ఓట్ల చోరీ పై ఉద్యమించ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ ముఖ్య నాయకులతో పాటు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని సంతకాలు చేసి వారి మద్దతు తెలిపారు.



# స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు నిరంతర సీసీ కెమెరాలతో స్ట్రాంగ్ రూమ్ వద్ద పర్యవేక్షణ

## - జిల్లాలోని ఖమ్మం రూరల్, మధిర, తల్లాడ స్ట్రాంగ్ రూం లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్8:**

ఎన్నికల నియామవళి అనుసరించిస్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్టమైన ఏర్పాట్లు, పకడ్బందీ బందోబస్తు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాల, మధిర పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, తల్లాడ మండలం రెడ్డిగూడెం లోని జ్యోతి జూనియర్ కాలేజ్ లలో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ ల ఏర్పాట్లను బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి పరిశీలించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు కలెక్టర్ సూచించారు. మొదటి విడతలో నిర్వహించే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూమ్స్ లోపల, బయట సీసీ కెమెరాలు ఏర్పాటు, రిసెప్షన్ కౌంటర్స్ నిర్వాహణ, కౌంటింగ్ హాల్ లోపల జాలీతో పెన్సింగ్, ఎలక్షన్ సిబ్బందికి, మంచినీటి, భోజన వసతులు, బ్యాలెట్ బాక్సులు తీసుకువచ్చే బస్సుల ట్రాఫిక్ నియంత్రణ, స్ట్రాంగ్ రూమ్ వద్ద బందోబస్తు పకడ్బందీగా నియమించాలని, పోలీసు కంట్రోల్ ద్వారా నిరంతర సీసీ కెమెరా పర్యవేక్షణ, మీడియా సెంటర్, వర్షం వలన ఏలాంటి జల్లు రాకుండా మరమ్మత్తులు, సరిపడా వసతులు సమకూర్చాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బోనకల్, మధిర, ఎర్రుపాలెం మూడు మండలాలు, సత్తుపల్లి మధర్ థెరీసా ఇంజనీరింగ్ కళాశాల నందు పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మూడు మండలాలు, రెడ్డిగూడెం క్రీస్తు జ్యోతి జూనియర్ కళాశాల నందు ఏన్కూర్, తల్లాడ, కల్లూరు మూడు మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు.

ఈ పర్యటనలో కల్లూర్ డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జడ్పీ సీఈవో దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిసిపి ప్రసాద రావు, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్లు కరుణాకర్ రెడ్డి, రాంప్రసాద్, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఓటుకు నోటు దొంగలు "ఓటు చోరీ" గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది

## - బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

అసత్యపు ఆరోపణలతో పబ్బం గడుపుకోవాలని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చూస్తుంది. మీ మాటలు మీ ఆరోపణలు నమ్మే పరిస్థితిలో తెలంగాణ సమాజం లేదు. కాంగ్రెస్ పార్టీకి కింది నుండి పై వరకు సఖ్యత లేదు సమైక్యత లేదు సంస్కారం లేదు. రాహుల్ గాంధీ ఓటు చోరీ అని అంటాడు..! కోర్టులు, ఎలక్షన్ కమిషన్ ఆధారాలు అడిగితే పారిపోతాడు. తెలంగాణలో స్వయంగా కాంగ్రెస్ సీఎం ఓటుకు నోటు ఇచ్చి అడ్డంగా దొరికిన దొంగ, జైలు జీవితం గడిపిన వ్యక్తి ఇక్కడ తెలంగాణ ప్రజల ముందుకు ఏ ముఖం పెట్టుకొని ఓటు చోరీ గురించి మాట్లాడతాడు. ప్రజాపాలన మాటల్లో ప్రకటనలో తప్ప చేతుల్లో లేదు. పాలనను ప్రజలను గాలికి వదిలేసి అడ్రస్ లేకుండా తిరుగుతున్న మంత్రులు ప్రజాప్రతినిధులు ఉన్న కాంగ్రెస్ పార్టీ నీతులు చెప్పడం సిగ్గుచేటు. ప్రజలు భారీ వర్షాలతో అతలాకుతులమై, అన్నదాతలు ఆవేదనలో పట్టణ ప్రజలు బురదతో నరకయాతన పడుతున్న స్థానిక మంత్రి కొండ సురేఖ కనీసం ప్రజలను పరామర్శించిన దిక్కులేదు కానీ వీళ్ళు ఓటు చోరీ అని మాత్రం ప్రచారం చేస్తారు..

**ఓటు చోరీపై సంతకాల సేకరణ పేరుతో ప్రజల మధ్యకు వస్తున్న కాంగ్రెస్ నేతలు ఓటుకు నోటు కేసు దొంగ గురించి కూడా చెప్పాలని పిలుపునిచ్చారు - బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**

ప్రజాస్వామ్య భారతదేశంలో ఎన్నికలే పరమావధి ఎన్నికల్లో ఓట్ల ద్వారా గెలిచి ప్రజాపాలన చేయాలి తప్ప అసత్య ప్రచారాలు, అబద్ధపు ఆరోపణలతో పబ్బం గడపాలని రాజకీయ పార్టీలు చూడడం సిగ్గుచేటని, కాంగ్రెస్ పార్టీ ఓటు చోరీ పేరుతో అక్కడ రాహుల్ గాంధీ ఇక్కడ రేవంత్ రెడ్డి చేస్తున్న విష ప్రచారాన్ని ప్రజలు తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు - వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్. ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యలు, ప్రజల బాధలు తీర్చి ప్రజల విశ్వాసాన్ని గెలిచి ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా గెలిచి ప్రజలకు సేవ చేయాలి తప్ప ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రజలకు అబద్ధపు అసత్యపు హామీలు ఇచ్చి ప్రజలను సోమరిపోతులను చేసే విధంగా పాలన చేయాలనే ఒక దుర్బుద్ధితో ఓట్లను దండుకొని అక్రమ మార్గంలోతెలంగాణలో అధికారంలోకి రావడం ఏ కాకుండా ఓటు చోరీ పేరుతో మరోసారి ప్రజలను మభ్యపెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో పబ్బం గడుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుంది. ఇది ప్రజలు గమనిస్తున్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు పట్టించుకోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు మంత్రులు ఎమ్మెల్యేలు వాళ్ళ రాహుల్ గాంధీ మెప్పు కోసం మాత్రం అబద్ధపు ఓటు చోరీ ప్రచారాలను చేయడం సిగ్గుచేటు. వరంగల్లో గత నెల రోజులుగా భారీ వర్షాలకు ఇటు వరంగల్ నగరము వరదల్లో మునిగిపోయి రవాణాకు ఇబ్బందులు తలెత్తి అనేక కాలనీలు జలదిబ్బందుల్లో చిక్కుకొని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే స్థానిక మంత్రి కొండ సురేఖ కనీసం ప్రజలను పరామర్శించిన పాపను కూడా పోలేదు కానీ ఇలాంటి అబద్ధపు ప్రచారాలలో మాత్రం కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది. ఇవన్నీ తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు వాళ్లంతా కూడా కాంగ్రెస్ పార్టీ విధానాలను వారు చేస్తున్న అసత్యపు, అబద్ధపు ప్రచారాలను పూర్తిగా గమనిస్తున్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి తెలంగాణ పల్లెల్లో ప్రజలు, సమాజం సిద్ధంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎన్ని పగటి నాటకాలు ఆడిన వచ్చేది, లేదు గెలిచేది లేదు అని గంట రవికుమార్ అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటినుండి జరిగిన అనేక ఎన్నికల్లో ఓట్లు చోరీ చేసి అక్రమ మార్గంలో 70 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ మరోసారి ఓటు చోరీ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని, దొంగే దొంగ అన్న చందంగా కాంగ్రెస్ పార్టీ ఓటు చోరీ గురించి విష ప్రచారం చేయడము ప్రజలంతా గమనిస్తున్నారని ముఖ్యంగా తెలంగాణ ప్రజలు నాడు నిజాంకు వ్యతిరేకంగా అనంతరము సమైక్య పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసిన చైతన్యవంతులు, ఉద్యమకారులు తెలంగాణ ప్రజలు కాబట్టి కాంగ్రెస్ పార్టీ చేసే ఈ విషపు ప్రచారాలను నమ్మరని ప్రజల విశ్వాసాన్ని ఎప్పుడో కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని, ఇప్పుడు మరో సారి సంతకాల సేకరణ పేరుతో ప్రజల మధ్యకు రావడం ప్రజలు ప్రతిదీ గమనిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో ఏదో అడ్డిమార్ గుడ్డిదెబ్బలా కాంగ్రెస్ గెలిచింది తప్ప. ప్రజల విశ్వాసంతో గెలిచిన పార్టీ కాంగ్రెస్ కాదని గంట రవికుమార్ అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ నేతలే ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ కూడా ఓటు



చోరీ కోసము కుట్టుమిషన్లు ఓటర్ ఐడి కార్డులు పంచుతూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిన ఓటు కు నోటు, ఓటు చోరీ కి జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ప్రత్యక్షంగా కాంగ్రెస్ నాయకుడు దొరికిన కూడా కాంగ్రెస్ నేతలకు బుద్ధి రావడం లేదు. ఎన్నికల కమిషన్ క్రిమినల్ కేసులు బుక్ చేసిన కూడా కాంగ్రెస్ నేతలకు జ్ఞానోదయం కలగకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా ఈ అసత్యపు, విష ప్రచారాలు మానుకొని ప్రజల విశ్వాసాన్ని చొరగోనేలా పనులు చేయాలి, పాలనలో కమాండింగ్ ఉండాలి తప్ప ఇలాంటి అక్రమ మార్గంలో అబద్ధపు ప్రచారాలతో అసత్యపు హామీలతో రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని, ఇప్పటికైనా ఇలాంటి విధానాలు కాంగ్రెస్ పార్టీ మానుకొని ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్.

# ముదిగొండ పంచాయతీలో బిలియా నాయక్ తండాకు అందని ప్రాతినిధ్యం

**ముదిగొండ, అక్టోబర్ 8, నీలగిరి వార్త.**




ముదిగొండ మండల కేంద్రం అయిన ముదిగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని బిలియా నాయక్ తండా ప్రజలు తమకు రాజకీయ ప్రాతినిధ్యం దక్కడం లేదనే ఆవేదనతో ఉన్నారు. గ్రామ పంచాయతీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఈ తండాకు ఎలాంటి రిజర్వేషన్ దక్కకపోవడం, ప్రజా ప్రతినిధులుగా ఎదిగే అవకాశం లేకపోవడంతో స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**ప్రాతినిధ్యం లేని తండా**

ముదిగొండ గ్రామ పంచాయతీలో కీలక భాగమైనప్పటికీ, బిలియా నాయక్ తండా మాత్రం రాజకీయంగా వెనుకబడిపోయింది. ఇప్పటివరకు ఈ తండా నుండిసర్పంచ్, ఎంపీటీసీ లేదా కనీసం వార్డు మెంబర్గా కూడా ఒక్కరు కూడా ఎన్నిక కాలేదు. రిజర్వేషన్లు లేకపోవడంతో ఎస్టీ వర్గానికి చెందిన ఈ తండా ప్రజలకు స్థానిక పాలనలో భాగస్వామ్యం లేకుండా పోయింది. ముదిగొండ పంచాయతీలోని 14 వార్డులలో కనీసం ఒక వార్డునైనా ఎస్టీ రిజర్వేషన్ చేసి ఉంటే బాగుండేదని తండా వాసులు అభిప్రాయపడుతున్నారు. తమ సమస్యలు పరిష్కారం కావాలన్నా, తండా అభివృద్ధి చెందాలన్నా రాజకీయ ప్రాతినిధ్యం తప్పనిసరి అని వారు నమ్ముతున్నారు.

**చదువుకున్న యువతకు అందని అవకాశం**

బిలియా నాయక్ తండాలో చదువుకున్న యువకులు చాలామంది ఉన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే ఉత్సాహం, ఆలోచనలు ఉన్నప్పటికీ, వారికి ప్రజా ప్రతినిధులుగా పనిచేసే అవకాశం రిజర్వేషన్ల కారణంగా లభించడం లేదు. తండా యువత తమ ప్రాంతానికి న్యాయం చేయాలని, అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆశగా ఎదురుచూస్తున్నారు.

**రిజర్వేషన్ల ప్రక్రియపై ప్రజల దృష్టి**

ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రిజర్వేషన్ల ప్రక్రియపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో, సంబంధిత అధికారులు కళ్లు తెరిచి బిలియా నాయక్ తండాకు న్యాయం చేస్తారని స్థానికులు గట్టిగా ఆశిస్తున్నారు. రాబోయే రిజర్వేషన్ల మార్పులలో అయినా ముదిగొండ బిలియా నాయక్ తండాకు తగిన ప్రాతినిధ్యం దక్కుతుందా, చదువుకున్న యువతకు సేవ చేసే అవకాశం లభిస్తుందా అనే దానిపై తండా ప్రజలు ఆసక్తిగా వేచి చూస్తున్నారు.

# ఉర్సు శ్రీ నాగేశ్వర దేవాలయం ప్రాంగణంలో పూజాసామాను, కొబ్బరికాయల విక్రయల నిమిత్తం బహిరంగ వేలం పాట

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వరంగల్ నగరంలోని ఉర్సు ప్రాంతంలో ప్రసిద్ధ శ్రీ నాగేశ్వర దేవాలయంలో బుధవారం ఆలయ ప్రాంగణంలో పూజా సామాను కొబ్బరికాయలు విక్రయ నిమిత్తం బహిరంగ వేలంపాట ఏర్పాటు చేశారు. ఈ వేలం పాటలో దేవాలయ వంశపార్యంపర ధర్మకర్త, చైర్మన్ తోట నర్సయ్య లింగం, ధర్మకర్తల మండలి దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు ధరణి కోట అనిల్ కుమార్ పర్యవేక్షణలో కార్యనిర్వక అధికారి పీ. ప్రసాద్ ఆధ్వర్యంలో దేవాలయ ప్రాంగణంలో పూజా సామాను కొబ్బరికాయల, విక్రయంకుగాను 45,500 బహిరంగ వేలం ద్వారా వేల్పుల శ్రీనివాసులు దక్కించుకున్నారు. సైకిల్ స్కూటర్ స్టాండ్ నిర్వహించడం గాను కలకోట్ల యాకూబ్ 21,500 కు బహిరంగ వేలం ద్వారా దక్కించుకున్నారు. దేవాలయ ప్రాంగణంలో లడ్డూ పులిహోర విక్రయంగాను బహిరంగ వేలం ద్వారా 29,500 కు వై .శశికళ దక్కించుకున్నారు. ఈ వేలం పాటలో ధర్మకర్తలు ఈదుల లావణ్య బిక్షపతి, వడ్లకొండ జగన్నాథం గౌడ్, శంకేసి అనిల్, వనం వేణు, విలాసాగరం సంధ్య, అర్చకులు శ్రీరామ శర్మ సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.



# అల్ట్రా సౌండ్ యంత్రం స్వాధీనం

## - జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 8:**



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పి.సి. పి.ఎన్.డి.టి. చట్టం- 1994 ప్రకారం అనధికారికంగా ఉపయోగిస్తున్న పోర్టబుల్ అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి ఒక ప్రకటనలో తెలిపారు. డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ చందు నాయక్, ఖమ్మం అర్బన్ పోలీస్ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని, తనిఖీ సమయంలో హిటాచీ మోడల్ ఈ యు బి-405 ప్లస్ పోర్టబుల్ అల్ట్రాసౌండ్ యంత్రం, ఒక ప్రోబ్, రెండు అల్ట్రాసౌండ్ జెల్ సీసాలను సాక్షుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ యంత్రాలు నిర్దిష్ట అధికార రిజిస్ట్రేషన్ లేకుండా పనిచేస్తున్నట్లు గుర్తించామని, ఇందులో సల్లోజా వెంకటేష్ (వయసు 30, పాండురంగపురం, ఖమ్మం రూరల్), బానోత్ హుస్సేన్ (వయసు 40, వైఎస్సార్ కాలనీ, ఖమ్మం అర్బన్) సంఘటన స్థలంలో ఉన్నారని అన్నారు. తక్షణమే పంచనామా నిర్వహించి, అధికారిక ఫిర్యాదు ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ లో పి.సి.పి.ఎన్.డి.టి. ఇతర సంబంధిత చట్టాల ఆధారంగా కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజన్న ఆలయ దర్శనాలు నిలిపితే ఆందోళనలు తప్పవు

## వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో దర్శనాలు నిలిపివేయాలనే చర్యలు తీసుకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ హెచ్చరించారు వేములవాడ పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్నో దేవాలయాలను అభివృద్ధి చేసినా ఎక్కడా దర్శనాలు నిలిపిన దాఖలాలు లేవని, వేములవాడలో కూడా అదే పద్ధతి కొనసాగించాలని డిమాండ్ చేశారు. దర్శనాలు నిలిపితే బీజేపీ పక్షాన తీవ్ర నిరసనలు, ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు ఏ హిందూ ఆలయాల్లోనూ దర్గాలు ఉండవని వేములవాడలో దర్గా ఎందుకు ఉందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు హిందూ ఆలయాల్లో సమాధులు ఉంటే వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ భీమన్న గుడిలో ఏర్పాట్లు పూర్తికాకముందే రాజన్న ఆలయంలో దర్శనాలు నిలిపివేస్తామని వినిపిస్తోందని, అలాంటి నిర్ణయం తీసుకుంటే బీజేపీ పక్షాన భారీ స్థాయిలో ధర్నాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిన్నింటి హనుమాన్లు గుడిసె మనోజ్ వివేక్ రెడ్డ కట్కం శ్రీనివాస్. రేగుల రాజకుమార్ మామిండ్ల లక్ష్మీరాజం సగ్గు రాహుల్ బిల్ల కృష్ణ నామాల శేఖర్ నేరెళ్ల సాయి కీసర యశ్వంత్ పాల్గొన్నారు.

# సొసైటీ ఫర్ స్పీడ్ జస్టిస్ ఆధ్వర్యం లో సన్మానం

కరీంనగర్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 నీలగిరి వార్త:

స్థానిక జ్యోతి నగర్ లోసీనియర్ న్యాయవాది కుసుంబ కృష్ణ రావు ఇంట్లో సొసైటీ ఫర్ స్పీడ్ జస్టిస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు కుసుంబ కృష్ణ రావు, తుమ్మెనపల్లి లక్ష్మణ్ రావు ఆధ్వర్యం లో ఇటీవల న్యాయ శాస్త్రం లో గోల్డ్ మెడల్ సాధించిన మనకొండూరు మండలము పచ్చునూరు గ్రామానికి చెందిన కాసిరెడ్డి రోహిత్ రెడ్డి కి, కరీంనగర్ కోర్టు లో లీగల్ రిపోర్టర్ గా జిల్లా అపోవ వైస్ ప్రెసిడెంట్ గా, డిసిసి లీగల్ సెల్ మీడియా కన్వీనర్ గా పనిచేస్తున్న కొత్త ప్రకాశ్ కు, బార్ అసోసియేషన్ మాజీ ఈసి బెజ్జంకి శ్రీకాంత్ లకు శాలువ, బొకే లతో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కుసుంబ కృష్ణ రావు మాట్లాడుతూ భవిష్యత్తు లో ఇంకా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని, అందుకు అందరి సహకారం, ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గంజి స్వరాజ్ బాబు, గడ్డం లక్ష్మణ్ , బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పీవీ రాజ్ కుమార్, పెంచాల ప్రభాకర్ రావు, ఎం సత్యనారాయణ, పెంచల లక్ష్మణ్ రావు,రాచకొండ ప్రభాకర్ , సిహెచ్ కిరణ్ కుమార్ , వేణు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ రాజన్న ఆలయంలో భక్తులకు శివరాత్రి జాతర వరకు దర్శనాలు కల్పించాలి

కాంగ్రెస్ నాయకులు అబద్ధాలు ఇకనైనా మానుకోవాలి

కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేసిన జిల్లా బిఆర్ఎస్ శాఖ

వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగింది అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించారు

కాంగ్రెస్ అధికారం చేపట్టి 22 నెలలు గడుస్తుంది

కేవలం ఎన్నికల హామీ కోసమే ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చారు

వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను మోసం చేశారు

ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రజలను మోసం చేశామని ఒప్పుకోవాలి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



ప్రతి ఇంటికి బాకీ కార్డులతో వెళతాం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు నేను విజ్ఞప్తి చేస్తున్నాను వేములవాడ ఆలయంలో వచ్చే సమ్మక్క సారక్క జాతర మరియు శివరాత్రి జాతర ఈ జాతరలలో కోట్ల ఆదాయం సమకూరుతుంది పంతాలకు వెళ్లకుండా సమ్మక్క-సారక్క %ఽ%మహా శివరాత్రి దాకా భక్తులకు దర్శనం కల్పించాలి ఆలయ అభివృద్ధికి అయ్యే ఖర్చు ఎంత పెడుతున్నారో స్పష్టంగా చెప్పాలి ఆలయం మీ సొంత ఇల్లు కాదు, ప్రజలకు ఆలయ అభివృద్ధి వివరాలను వెల్లడించి ఆలయ అభివృద్ధి ఏ విధంగా ఉంటుందో రూపొందించిన చిత్రాలను విడుదల చేయాలి చెల్మెడ తెలిపారు ఇక్కడ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య కేడీసీసీ చైర్మన్ కొండూరు రవీందర్ రావు గూడూరి ప్రవీణ్ అరుణ జిందం చక్రపాణి జిల్లా బిఆర్ఎస్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వయోజన విద్యా కేంద్రాల ప్రారంభోత్సవం

కరీంనగర్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 నీలగిరి వార్త :

విశ్వ ప్రగామి సంస్థ సహకారంతో ఆరు వయోజన విద్యా కేంద్రాలను కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ముత్తారం గ్రామంలో ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి సంస్థ ప్రతినిధి మట్టెడ ప్రవీణ్ కుమార్ మరియు శంకరపట్నం మండలం ఆర్ ఐ కవ్వంపల్లి రాములు ముఖ్య అతిథులుగా హాజరైనారు. విశ్వ ప్రగామి సంస్థ ప్రతినిధి మట్టెడ ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. వయోజన విద్యా కేంద్రాలలో పనిచేస్తున్న వాలంటీర్లకు పలకలు, బలపాలు, పుస్తకాలు, వైట్ బోర్డు, సోలార్ లైట్లు, ఔషధ మరియు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫెసిలిటేటర్ మాతంగి కొమురయ్య ప్రజలు వయోజనలు వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.




# గురువారం రోజున ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పర్యటన



నీలగిరి వార్త ఎల్లారెడ్డి

– ఉదయం 09:00 కి సదాశివనగర్ మండలం అడ్లూర్ఎల్లారెడ్డి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు ఇస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసిన అని సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ కార్యక్రమం లో పాల్గొంటారు పార్టీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరుకావాలని తెలియజేశారు.

# బోయినపల్లి మండల కేంద్రంలో ఘనంగా పోషణ మాసం వేడుకలు

## వేములవాడ ఐసీడీఎస్ సీడీపీఓ సౌందర్య ఆధ్వర్యంలో

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



పోషణ మాసం సందర్భంగా బోయినపల్లి మండలంలోని బోయినపల్లి రెండవ అంగన్వాడి సెంటర్లో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమంలో శ్రీమంతాలు, అన్నప్రాశన వంటి సాంప్రదాయ కార్యక్రమాల ను నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిడీపీఓ సూపర్వైజర్లు ఆరోగ్య పర్యవేక్షకులు అంగన్వాడీ టీచర్లు మరియు స్థానిక మహిళలు హాజరయ్యారు పోషణ అభియాన్ లక్ష్యాలను వివరించుతూ, సీడీపీఓ సౌందర్య గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. తల్లి శిశు ఆరోగ్యం మెరుగు పర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యమని సూచించారు కార్యక్రమం చివరగా హాజరైన వారికి పోషకాహారం మరియు ఆరోగ్య చైతన్యంపై అవగాహన కల్పించారు ఇచ్చట ఐసీడీఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ నిర్మల హెల్త్ సుపర్వైజర్ హేమలత పోషణ్ అభియాన్ రాజ్ కుమార్ బోయినపల్లి మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రల టీచర్లు గర్భిణీలు బాలింతలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు

# ఎల్లారెడ్డి లో వరద నష్టం పరిశీలించిన కేంద్ర బృందం పంట మౌలిక వసతుల నష్టం వివరాలు సేకరణ

నీలగిరివార్త ఎల్లారెడ్డి

హోమ్ అఫైర్స్ జాయింట్ సెక్రటరీ పీకే రాయ్ నేతృత్వంలోని కేంద్ర బృందం ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాలను పర్యటించింది. ఈ బృందంలో మహేష్ కుమార్ (డిప్యూటీ డైరెక్టర్, ఎక్స్పెండిచర్స్ – సెంట్రల్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్), శ్రీనివాసు బైరి (మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి), శశి వర్ధన్ రెడ్డి (నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ – ఇస్రో, హైదరాబాద్)సభ్యులుగా ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ కూడా పాల్గొన్నారు.

**పర్యటన వివరాలు:**

బృందం మొదట బిక్నూర్ మండల కేంద్రానికి చేరుకోగా, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ స్వాగతం పలికారు. లింగంపేట మండలంలోని లింగంపల్లి కుర్దు బ్రిడ్జి, ఎల్లారెడ్డి మండలంలోని అడ్విలింగాల వద్ద గల ఆర్అండ్బ బ్రిడ్జి, నాగిరెడ్డిపేట మండలంలోని మంజీరా ముంపు ప్రభావిత పంట పొలాలు, పోచారం ప్రాజెక్టు సమీపంలో మట్టి కొట్టుకుపోయిన ప్రాంతాలను పరిశీలించారు. ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని పెద్ద చెరువు కింద పంట పొలాలు, నాగిరెడ్డిపేట మండలంలోని చినూరువాడి గ్రామ సమీపంలో ఉన్న వరి పొలాలను కూడా పరిశీలించారు. ముగింపు: పర్యటన అనంతరం పోచారం డ్యామ్ వద్ద నష్టపరిస్థితులను సమీక్షించి సాంకేతిక వివరాలు సేకరించారు.



# బాకీ కార్డు పేరుతో దుష్ప్రచారం మానండి

## బా.రా.స నాయకులకు కాంగ్రెస్ నేతల హెచ్చరిక

## - సుతారి లక్ష్మన్ బాబు,మంథేన వెంకటేష్

కరీంనగర్ ప్రతినిధి అక్టోబర్8 నీలగిరి వార్త:

బాకీ కార్డు పేరుతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ కుటిల రాజకీయాలు కొనసాగిస్తున్న బా.రా.స నాయకులు వెంటనే ఆ ప్రయత్నాలను నిలిపివేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్ హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెడుతోందని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉద్యోగ నోటిఫికేషన్లు వరుసగా విడుదల అవుతున్నాయని, పేదలకు ఉచిత విద్యుత్, ఉచిత వైద్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ?10 లక్షల వరకు వైద్య సేవలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు ప్రభుత్వం నిజాయితీతో అమలు చేస్తోందని తెలిపారు.గత పదేళ్ల పాటు బా.రా.స ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, దళితులకు మూడు ఎకరాల భూమి, దళిత సీఎం, ఇంటికో ఉద్యోగం వంటి హామీలను అమలు చేయలేదని తీవ్ర విమర్శలు చేశారు. ఉద్యోగ నియామకాల భర్తీ విషయంలో కూడా బా.రా.స ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించిందని గుర్తు చేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేయడం ఆపకపోతే, రానున్న ఎన్నికల్లో ప్రజలే బా.రా.స పార్టీకి తగిన గుణపాఠం చెబుతారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రజాపాలన అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉంది అని సుతారి లక్ష్మన్ బాబు, మంథేన వెంకటేష్ అన్నారు.



# వేములవాడ ఏరియా ఆసుపత్రిలో 24 గంటల్లో 20 ఆపరేషన్లు విజయవంతం

## వైద్యులు సిబ్బందిని అభినందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు 24 గంటల వ్యవధిలో వరుసగా 20 శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వైద్య బృందాన్ని సిబ్బందిని అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పేద మరియు మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు.

ఈ దిశగా ప్రభుత్వ ఆసుపత్రులు ఆధునిక పరికరాలు, సిబ్బంది, వసతులతో బలోపేతం అవుతున్నాయని తెలిపారు వేములవాడ ఆసుపత్రి వైద్యులు చూపిన నిబద్ధత ప్రశంసనీయం అని తెలిపారు ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి సమయానికి చికిత్స పొందేలా వైద్యులు మరింత కృషి చేయాలని విప్ సూచించారు ఆధునిక వైద్య సేవలతో పాటు శుభ్రత రోగి సేవ ధోరణిలో కూడా ఈ ఆసుపత్రి ఆదర్శంగా నిలవాలన్నారు వైద్య విభాగం పర్యవేక్షకుడు డాక్టర్ పెంచలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆపరేషన్లు విజయవంతంగా పూర్తికావడం పట్ల వైద్యులను సహాయక సిబ్బంది అందరికీ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

## వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మొగిలి దేవరాజు తల్లి ముత్తవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అలాగే మొగిలి లక్ష్మణ్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏస పరశురామ్ తల్లి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట ఏనుగు మనోహర్ రెడ్డి, మండల అధ్యక్షుడు గోస్కుల రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు మధు సీనియర్ నాయకులు ఎస్ తిరుపతి,శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి, సుమన్, అంజి, దేవరాజు, అనిల్, నారాయణ నాగరాజు మొగిలి ప్రశాంత్ సాయి, అజయ్ తదితరులు ఉన్నారు.

# హాస్టల్ వంటశాలలో పరిశుభ్రత పాటించాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి బాయ్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 8:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాల ఎస్సీ ఎస్టీ సంక్షేమం హాస్టల్లో నిరంతరం పరిశుభ్రత పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కాళావతి భాయ్ అన్నారు డాక్టర్ అంబేద్కర్ కళాశాల మరియు ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా, హాస్టల్ వంటశాల, ఆహార నిల్వ గదులు, భోజనశాల, మరియు వసతి గృహాలను సమగ్రంగా పరిశీలించారు. డీఎంహెచ్ఓ గారు హాస్టల్ వంటశాలలో పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత, వంటపాత్రల శుభ్రత, నీటి శుద్ధి వ్యవస్థ, మరియు వ్యర్థాల నిర్వహణ విధానాలను ప్రత్యేకంగా పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజనం పోషకాహారంతో కూడినదిగా ఉండాలని, వంటశాలలో నిరంతర శుభ్రత పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ డాక్టర్ కళావతి భాయ్, డి.ఎం.హెచ్.ఓ.గారు ఆరోగ్య విద్యా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె ఆరోగ్యంపై అవగాహన కలిగించే ప్రసంగంలో వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత, పోషకాహార ప్రాముఖ్యత, స్వచ్ఛమైన నీరు తాగడం, వ్యర్థాల సరైన నిర్వహణ, మరియు చెత్త నిల్వలు నివారించడం వంటి అంశాలపై వివరించారు. ఆమె విద్యార్థులు రోజువారీగా చేతులు కడుక్కోవడం, తగిన శారీరక వ్యాయామం చేయడం, సమయానికి నిద్రపోవడం, మరియు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండడం వంటి అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. అలాగే, సీజనల్ వ్యాధులు వంటి డెంగ్యూ, వైరల్ ఫీవర్, టైఫాయిడ్ వంటి వాటి నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.



డీఎంహెచ్ఓ గారు హాస్టల్ వార్డెన్లకు మరియు వంటశాల సిబ్బందికి కూడా సూచనలు ఇచ్చి, ఆరోగ్య విభాగం తరఫున అవసరమైన మార్గదర్శకాలు అందించారు. హాస్టళ్లలో పరిశుభ్రత ప్రమాణాలను క్రమం తప్పకుండా పాటిస్తూ విద్యార్థుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.

# కే యూ సి పోలీసులు భారీగా గంజాయి పట్టివేత

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రూ.20 లక్షల 50 వేల విలువ చేసే గంజాయిని పట్టుకున్న కేయుసి పోలీసులు గంజాయి ట్రాన్స్ పోర్ట్ చేస్తూ పట్టుబడిన పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు హనుమకొండ ఏసిపి పి.నర్సింహారావు కేసు వివరాలు తెలుపుతూ రూ.20 లక్షల 50 వేల విలువ చేసే గంజాయిని ట్రాన్స్ పోర్ట్ చేస్తున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను పక్క సమాచారంతో కాకతీయ యూనివర్సిటీ పోలీసులు పట్టుకున్నారని, వారిని విచారించగా %ూ%1: రాను హెూస్సైన్, తండ్రి పేరు: అల్తాప్ హెూస్సైన్, వయస్సు: 33 సంవత్సరాలు, కులం: ముస్లిం, వృత్తి : పెయింటింగ్ పని %=/శీ% సుకరుర్కుతి, కోచ్ బెహార్, దిన్హత, బెస్ట్ బెంగాల్ రాష్ట్రము అనే వ్యక్తి గత నాలుగు నెలల క్రితం తన సొంత గ్రామం నుండి గంజాయి సప్లయ్ చేసే కృష్ణ చంద్ర బర్మన్, తండ్రి పేరు : సిరెన్ బర్మన్, %=/శీ% సదిఅలేర్ కుతి, కోచ్ బేహార్ , వెస్ట్ బెంగాల్ అనే వ్యక్తి దగ్గర నుండి తన వద్ద ఉన్న డబ్బులతో గంజాయిని కొనుగోలు చేసి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూలీల అడ్డ వద్ద అమ్మేసరికి తనకు అధిక లాభం రావడంతో అట్టి డబ్బులను జల్సాలకు ఖర్చు చేసుకున్నాడని, ఇట్టి విషయాన్ని తన చిన్ననాటి స్నేహితుడు అయిన %ూ%2: నూర్ మహమ్మద్ మియా, వయస్సు: 32 సంవత్సరాలు, కులం: ముస్లిం, వృత్తి: సెంట్రింగ్ పని, %=/శీ% కోచ్ బేహార్, దిన్హత, వెస్ట్ బెంగాల్ అనే వ్యక్తి కి తెలియజేసి మనమిద్దరం గంజాయి ట్రాన్స్ పోర్ట్ చేసి అమ్మితే అధిక డబ్బులు సంపాదించవచ్చునని అనుకోని వీరిద్దరూ కలసి గత నెలలో చెరో ఒక లక్ష రూపాయలను రెడి చేసుకొని గంజాయి అమ్మే కృష్ణ చంద్ర బర్మన్ వద్ద రూ. 2 లక్షలతో మొత్తం 41 కిలోల గంజాయి ని కొనుగోలు చేసి లగేజ్ బ్యాగులలో ఎవ్వరికి అనుమానం రాకుండా ప్యాక్ చేసుకొని తేది: 04-10-2025 కోచ్ బేహార్ రైల్వే స్టేషన్ లో సికింద్రాబాద్ కు వెళ్ళే రైలు ఎక్కి వస్తుండగా వీరిద్దరూ పోలిస్



వారిని చూసి భయపడి తేది: 06-10-2025 వ రోజు మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో దిగి అక్కడ నుండి బస్సులో హనుమకొండ బస్ స్టేషన్ కు వచ్చి నిన్నటి రోజు హైవే లొకేషన్ చూసుకొని ముచ్చెర్ల క్రాస్ వద్ద దిగి సికింద్రాబాద్ కు వెళ్ళుటకు లారీలు అపే క్రమంలో వారిని పట్టుకొని అదుపులోకి తీసుకొని గంజాయి సిజ్ చేసినాము అని, వారి దగ్గర మూడు సెల్ ఫోన్స్ సీజ్ చేసి రిమాండ్ తరలించినాము అని తెలిపి ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెడుతామని తెలిపినాడు. ఈ సందర్భంగా హనుమకొండ ఏసిపి కేయూసి పిఎస్ కేయూ సిపి ఎస్ ఇన్స్పెక్టర్ ఎస్. రవికుమార్ ను, ఎస్సై ఏ.కళ్యాణ్ కుమార్ ను పెట్రోలింగ్ పోలీసులను అభినందించినారు.

# ట్రాఫిక్ నియంత్రణకై పోలీస్, మున్సిపల్ కలసి పనిచేద్దాం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీసులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ ట్రై సిటీ పరిధిలో రోజు రోజుకి వాహనాల సంఖ్య పెరిగి పోతువుండడంతో ట్రాఫిక్ సమస్యలు తలెట్టున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్, వరంగల్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయి ఆధ్వర్యంలో ట్రాఫిక్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరంలో పార్కింగ్ స్థలాల ఏర్పాటు, రోడ్ల ఆక్రమణలు, ప్రధాన రోడ్ల మార్గంలో వాహనదారులకు ప్రమాదకంగా మారిన గుంతల మరమ్మత్తులు, వడ్డేపల్లి, కాళోజి సెంటర్, తెలంగాణ జంక్షన్, మడికొండ చౌరస్తా మరో రెండు ప్రాంతాల్లో నూతనంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు, ప్రదానం రోడ్లపై వ్యాపార సైన్ బోర్డుల తొలగింపుతో పాటు వ్యాపార సముదాయాల్లోని సెల్లారుల్లో వాహనాలు మాత్రమే పార్కింగ్ చేసే విధంగా తగు చర్యలు తీసుకొవాలని. ముఖ్యం ప్రధాన రోడ్డు మార్గం లోని డివైడర్ల ఎత్తును పెంచాలని. అలాగే రోడ్లపై వినియోగంలో లేని కరెంటు, టెలిఫోన్ స్తంభాల తొలగించడం, వర్ష కాలంలో వరద నీరు రోడ్లపై నిలిచి వాహన రాక పోకలకు ఇబ్బందులు కలిగే ప్రాంతాల్లో వరద నీరు సాఫీగా పోయేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుక వచ్చారు. ట్రాఫిక్ అధికారులు సూచనలపై మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీస్, మున్సిపల్ అధికారులు కలసి పని చేయాల్సిన అవసరం వుందని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నివారణకై గుంతలు పడిన ప్రాంతాలతో పాటు డివైడర్ల ఎత్తున పెంపు ప్రాంతాలకు సంబంధించి పూర్తి వివరాలు ట్రాఫిక్ అధికారులు అందజేయాలని, ముఖ్యంగా




ట్రై సిటీలో పార్కింగ్ స్థలాల గుర్తించేందుకు పోలీస్, మున్సిపల్ అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి పార్కింగ్ కు అనువైన ప్రాంతాలను గుర్తింపు, రోడ్లపై ఆక్రమణల తొలగింపుపై మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ "ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించడానికి పోలీస్, మున్సిపల్ శాఖల సంయుక్త సమన్వయం అత్యంత అవసరం. ఇరువురు శాఖలు కలసి పనిచేస్తేనే నగర ట్రాఫిక్ సాఫీగా సాగి రోడ్డు ప్రమాదాలను తగ్గించగలం" అని సీపీ పేర్కొన్నారు.
ఈ సమావేశంలో ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయ, ఇన్స్ స్పెక్టర్లు సీతా రెడ్డి, వెంకన్న, సుజాత తో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# బాణాసంచా విక్రయ కేంద్రాల అనుమతికై దరఖాస్తు చేసుకొండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**




తాత్కాలిక బాణాసంచా విక్రయాలతో పాటు బాణాసంచా నిల్వ చేసుకొనిందుకు అనుమతి కోసం ఆసక్తి కల్గిన వ్యక్తులు,సంస్థలు దరఖాస్తు చేసుకోవాలసిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారంతో తప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారులు జారీచేసిన ఎన్. ఓ. సి తో పాటు, ప్రవైయిటు స్థలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు అయితే స్థల యజమాని అనుమతి పత్రం, అలాగే ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబందిత ప్రభుత్వ అధికారుల అనుమతి పత్రం,పక్క నిర్మాణాల్లో ఏర్పాటు చేసుతున్నట్లు అయితే పక్కవారి అనుమతితో పాటు పక్క భవన బ్లూ ప్రింట్ తో పాటు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, ఆదాలట్ శాఖలో ఎనిమిది వందల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జామచేసినట్లుగా బ్యాంక్ చాలన్ తో దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. పూర్తి చేసిన దరఖాస్తులను అక్టోబర్ 16వ తేదీలోపు సంబంధిత జోన్లకు చెందిన డీసీపీ స్థాయి అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులు బాణాసంచా అనుమతులు జారీ చేస్తారు .

# 21 వ డివిజన్ లో ఓటు చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కొండా దంపతుల ఆదేశానుసారం పీసీసీ పిలుపులో భాగంగా బీజేపీ ఓట్ల దొంగతనానికి వ్యతిరేకంగా ఏఐసీసీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా 21వ డివిజన్ ఫుర్కన్ ఆధ్వర్యంలో ఓటు చోరీ, సంతకాల సేకరణఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిధులుగా పాల్గొన్న గోపాల నవీన్ రాజ్, 21 డివిజన్ స్థానిక కార్పొరేటర్ పూరా?న్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం, ఎలక్షన్ కమిషన్ తో కుమ్ముకై ఓట్ల చోరికి పాల్పడుతుందని అన్నారు. ఈ పద్ధతి దేశానికే నష్టం అని గతం ఎన్నికల్లో మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటకలల్లో లక్షల ఓట్లని తొలగించి కాంగ్రెస్ సిట్లను పెరుగకుండా బీజేపీ దొంగ ఓట్లతో గద్దనెక్కిందని రాహుల్ గాందీ ఆధారాలతో సహా చూపించిన ఇలాంటి చర్యలు లేవని మల్లి రేపు బీహార్ లో కూడా బీజేపీ, ఇసి కుమ్మకై ఓట్ల చోరీ చేస్తాదని రాహులు గాంది చేసే పోరాటానికి మద్దతుగా సంతకాలు చేస్తున్నామని భవిష్యత్తు లో ఈ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకు పోయి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలందరూ కలిసి వచ్చి బీజేపీ కి తగిన బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొని సంతకాలు చేసి వారి మద్దతు తెలిపారు.



# ముదిగొండలో అక్షరాస్యత దినోత్సవం సందర్బంగా అవగాహన కార్యక్రమం

**ముదిగొండ, అక్టోబర్ 8, నీలగిరి వార్త.**



అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా ముదిగొండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు, చిన్నపిల్లలకు బిస్కెట్లు మరియు అరటిపండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో మాట్లాడిన నిర్వాహకులు మల్లారపు ఉపేందర్ పిల్లలకు చదువు ప్రాముఖ్యతను వివరించారు. చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని, చదువుకోకపోతే జీవితంలో ఇబ్బందులు ఎదురవుతాయని పిల్లలకు అర్థమయ్యేలా చెప్పారు. అలాగే తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో మర్యాదగా ఉండాలన్న విషయాన్ని కూడా వారికి తెలియజేశారు. "నేటి బాలలే రేపటి పౌరులు" అన్న భావనతో, గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు, సీనియర్ విద్యార్థులు ఖాళీ సమయాల్లో పాఠశాలలకు వెళ్లి తమ అనుభవాలను చిన్నారులతో పంచుకోవాలని పిలుపునిచ్చారు. ఇది పిల్లల భవిష్యత్తు రూపుదిద్దుకోవడంలో ఒక మంచి దారి చూపుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకముగా వ్యవహారించాలి

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పాలకుర్తి పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు ముందుగా పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు అనంతరం సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే%ౌ% ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ నర్సయ్య, పాలకుర్తి సిఐ జానకీరాం, ఎస్. ఐ పవన్ వున్నారు.



# సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై దాడి

## కామారెడ్డి బార్ అసోసియేషన్ (న్యాయవాదులు) విధులు బహిష్కరణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సీజేఐ బిఆర్ గవయ్ పై యత్నన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది ముమ్మాటికి రాజ్యాంగంపై దాడియే అని నంద రమేష్ అధ్యక్షులు అన్నారు. బార్ అసోసియేషన్ కామారెడ్డి సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై న్యాయవాది ముసుగు ఒక సనాతన వాది కోర్ట్ హాల్ లో న్యాయవాదులందరూ చూస్తుండగా దాడికి యత్నించడం అత్యంత హేయమైన దుర్మార్గమైన చర్య దీన్ని కామారెడ్డి జిల్లా బార్ అపోసియేషన్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆ దాడి స్వతంత్ర్య న్యాయ వ్యవస్థ మీద దాడి మాత్రమే కాదు. భారత రాజ్యాంగపై దాడి అని ఈ సందర్భంగా తెలియజేస్తూన్నాం అని అన్నారు.
నంద రమేష్ అధ్యక్షులు బార్ అసోసియేషన్ కామారెడ్డి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై న్యాయవాది ముసుగు వేసుకున్న ఒక సనాతన వాది కోర్టు హాల్లో న్యాయమూర్తులు అందరూ చూస్తుండగా దాడికి యత్నించ్చాడు అత్యంత హేయమైన దుర్మార్గమైన చర్య దీన్ని కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తూ విధులు బహిష్కరించడం జరిగింది. ఆ దాడి స్వతంత్ర న్యాయ వ్యవస్థ మీద దాడి మాత్రమే కాదు భారత రాజ్యాంగం పై దాడి అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అన్నారు. రాజ్యాంగం కొనసాగిస్తున్న కొన్ని పార్టీలు సంస్థలు భారత రాజ్యాంగాన్ని గౌరవించడం అమలు చేయడం వారికి ఇష్టం లేనట్టుగా ఈ చర్య మరోసారి రుజువు చేసింది. కావున సనాతనవద దుష్టశక్తులను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఎదుర్కొని ప్రజాస్వామ్యాన్ని భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని ప్రజలందరికీ ఈ సందర్భంగా కోరుతున్నాము. జిల్లాలోని కోర్టు విధులను బహిష్కరిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నామని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్ సీనియర్ నాయకులు జగన్నాథం , శంకర్ రెడ్డి , వెంకట్రామిరెడ్డి , క్యాతం సిద్ధిరాములు , ఆజాద్ , మురళి , సురేందర్ రెడ్డి , గోవిందరావు , వేణుగోపాల్ వేణుప్రసాద్ , అన్సర్ అలీ , బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సొంత నిధులతో అభివృద్ధి పనులు చేయించిన టిడిపి నేత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో పలు అభివృద్ధి పనులను చేయించిన కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ బుధవారం ఐ.పంగిడి గ్రామంలో లారీ యూనియన్ కార్యాలయం పక్కన ఉన్న రోడ్డు మరియు సబ్ స్టేషన్ నుంచి పైకి వాటర్ ట్యాంక్ వెళ్లే రోడ్డు మరియు డంపింగ్ యార్డ్ పక్క నుంచి అలానే వాటర్ ట్యాంక్కి వెళ్లే రోడ్డు మరియు కృష్ణుడి గుడి దగ్గర బాగా పెద్ద గొయ్యపడటం జరిగింది. ఈ విషయాన్ని ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణకు పలువురు తెలియజేయగా తన సొంత నిధులతో ఆ సమస్యల ను పరిష్కారం చేయడం జరిగింది అలా పలుచోట్ల గుంతలు పడిన కొన్ని ముఖ్యమైన రోడ్లకి చట్రు వేసి లెవెల్ చేయడం మరియు వేస్ట్ వాటర్ రోడ్ల మీదకి వచ్చే వాటిని జెసిబి సాయంతో మరొక డ్రైన్ కి మళ్లించడం జరిగింది ఈ సందర్భంగా జొన్న బాలకృష్ణ ను గ్రామ నాయకులు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నందమూరి యువసేన టీం పాల్గొన్నారు



# శ్రీ కనక దుర్గమ్మకు పుస్తెలతాడు, మంగళ సూత్రాలు వితరణ

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం పాత బస్టాండ్ లో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేంచేసిన శ్రీ కనకదుర్గాదేవి అమ్మ వారు కి మండలంలోని గవరవరం గ్రామానికి చెందిన దువ్వాడ చక్రపాణి, దేవి భవాని దంపతులు వారి కుమారుడు వెంకట కిషోర్ లు అమ్మవారికి రూ.2,30,000లు. విలువైన బంగారం పుస్తెల తాడు, మంగళ సూత్రాలు బుధవారం వితరణ చేశారు. దసరా నవరాత్రి మహోత్సవాల ముగింపు అనంతరం కనకదుర్గ అమ్మవారు మొక్కుబడి తీర్చుకున్నట్లు చక్రపాణి దంపతులు తెలిపారు. దుర్గా అమ్మవారికి శ్రీసూక్త పూర్వకంగా ప్రత్యేక పూజలు జరిపి ఆలయ అర్చకులు శివకుమార్ శర్మ కు అమ్మ వారు కి సమర్పించిన బంగారు పుస్తెల తాడు, మంగళ సూత్రాలు అందజేశారు. అమ్మ వారు విశేష అలంకారాలులోను, ప్రత్యేక సందర్భం లోను ఆభరణాలు అలంకరణ చేస్తామని ఆలయ అర్చకులు తెలియజేశారు.



# గంజాయి ముద్దాయి కి 10 సం.ల కఠిన కారాగార శిక్ష, లక్ష జరిమానా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడు ప్రగాఢ గణేష్ కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు, రూ. 1,00,000/-లు. జరిమానా విధిస్తూ, జరిమానా చెల్లించని పక్షంలో 2 సంవత్సరాల 6 నెలల అదనపు సాధారణ జైలు శిక్షను విధిస్తూ చోడవరం 9వ అదనపు జిల్లా జడ్జి హరి నారాయణ బుధవారం తీర్పు వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. వి.మాడుగుల మండలం, ముకుందపురం గ్రామానికి చెందినప్రగఢ గణేష్ (38)2015 నవంబర్ 11న ఉదయం 10 గంటల సమయంలో, చోడవరం అప్పటి ఎస్సై బి రమణయ్య సిబ్బందితో కలిసి చోడవరం, కొత్తూరు జంక్షన్ వద్దకు పక్కా సమాచారం పై వెళ్లగా అక్కడ పై ముద్దాయి తన కారు ఏపీ 05 ఏపీ 2799 లో అయదు గోనె బస్తాలు పెట్టి ఉండగా పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నం చేయగా వెంబడించి పట్టుకున్నారు. వారి వద్ద 100 కిలోల గంజాయి పట్టుబడింది. చోడవరం పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 153/2015 నమోదు చేసామన్నారు. నిందితులు పాడేరు చుట్టుపక్కల ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి గోనె బస్తాలు కారు లో వస్తుండగా పై నిందితుడు ,పోలీసులు మధ్యవర్తుల సమక్షంలో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసులో అప్పటి ఎస్సై బి. రమణయ్య దర్యాప్తు జరిపి, న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేశారని తెలిపారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యు. వెంకటరావు న్యాయస్థానంలో సమర్ధంగా వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాల ఆధారంగా గౌరవ న్యాయస్థానం నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,రూ.1,00,000/- లు. జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో 2 సంవత్సరాలు 6 నెలల అదనపు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది అని తెలియజేశారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అప్పటి దర్యాప్తు అధికారి ఎస్సై బి. రమణయ్య ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యు. వెంకటరావు, చోడవరం పోలీసులకు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందికి ఈ విజయానికి కృషి చేసిన వారికి అభినందనలు తెలిపారు.

# నందిమెట్ట పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేయాలి

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామ రాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం కరీముఖిపుట్ పంచాయితీ పరిధిలోగల నందిమెట్ట మెరక చింత గ్రామంలో పీఎం జన్మన్ గ్రామసభలో సిపిఎం మండల నాయకులు గల్లెల జీనబంధు గలేల్ల సీతారాం పాల్గొని నందిమెట్ట సమస్య పట్ల సచివాలయం అధికారులను నిలదీశారు.గత ప్రభుత్వం నాడు నేడు పేరుతో సుమారుగా 12 లక్షల స్కూల్ బిల్డింగ్ కోసం గ్రాండ్ చేయడం జరిగిందనీ ఇప్పటిదాకా పిల్లర్స్ లెవెల్ లోనే ఆగిపోయి ఉన్నాయి వెంటనే ప్రభుత్వం అధికారులు స్పందించి నందిమెట్ట స్కూల్ బిల్డింగ్ నిర్మాణం పూర్తి చేయాలి స్కూల్ బిల్డింగ్ లేక పిల్లలు సుమారుగా 10 సంవత్సరం నుండి ఒక గుడిసాలోనే మూడు గ్రామం పిల్లలు మొత్తం కలిపి 40 మంది పిల్లలు చదువుని కొనసాగిస్తున్నారు నందిమెట్ట హైస్కూల్లో ఒక్క టీచర్ తోనే విద్యని కొనసాగిస్తున్నారు కాబట్టి మరొక టీచర్ నియమించాలని అలాగే భాష వాలంటరీ కూడా నియమించాలని సచివాలయం అధికారులకు నిలదీశారు కావున మండల విద్యాశాఖ అధికారి దృష్టి సారించి వెంటనే సమస్య పరిష్కారం చేయాలని నాయకులు గ్రామ ప్రజలు కే సుబ్బారావు కే భగత్ రాం ప్రజలు పాల్గొన్నారు.



# కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ గా వెంకటేశ్వర్లు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ గా సిహెచ్ వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పనిచేసిన నాగేంద్ర కుమార్ సస్పెండ్ అయ్యారు. అప్పటినుండి ఏఈ జి.సందీప్ ఇంచార్జ్ కమిషనర్ గా కొనసాగుతున్నారు. కొత్త కమిషనర్ వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో 8 మున్సిపాలిటీలలో కమిషనర్ గా పనిచేశారు. వివిధ మున్సిపాలిటీలలో 30 సంవత్సరాల పైగా వివిధ క్యాడర్ ల లో సర్వీస్ చేసి ఉన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు సిబ్బంది. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు అధికారులు సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.



# జీఎస్టీ తగ్గింపు పై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం

**డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని కొల్లాపూటు గ్రామపంచాయతీ పరిధిగల బిట్రగండ,వై కొల్లాపూటు రెవిన్యూ గ్రామాలకు సంబంధించిన గ్రామ గిరిజన ప్రజలకు ఆర్థిక సంస్కరణలు అవగాహన వారోత్సవాలు నేపథ్యంలో ప్రభుత్వాల ఆదేశాల మేరకు బుధవారం జీఎస్టీ తగ్గింపు పై క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక సర్పంచ్ పి. రామ్మూర్తి, సెక్రటరీ గురుమూర్తి, ల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకున్న ఆర్థిక నిర్ణయంతో జీఎస్టీ 2.0 ఆర్థికంగా ప్రజలకు వ్యాపారస్తులకు మేలు చేకూరే విషయంపై అవగాహన కల్పించారు. అనంతరం సెక్రటరీ మాట్లాడుతూ ఏ ఏ వస్తువుల వాటిపై ఎంతెంత జిఎస్టి తగ్గిందో అవగాహన కల్పించడం కోసమే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన సలహా సూచనలు అందించారు. ప్రతి ఒక్కరూ జీఎస్టీ తగ్గింపు పై అవగాహన చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వి. భీమన్న, వార్డు సభ్యుడు సుందర్, పెసా కమిటీ సభ్యులు కొండలరావు, ప్రభుదాస్, గ్రామ పెద్ద పండు, నేచర్ సిబ్బంది కస్తూరి కావ్య, డోక్రా మహిళా సంఘా సభ్యులు, అంగన్వాడి కార్యకర్త అప్పలమ్మ, ఆశ కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# బాణాసంచా అమ్మకాలు కేంద్రాలపై తనిఖీలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



దీపావళి పండుగ సందర్భంగా లైసెన్స్ లేకుండా బాణసంచా తయారీ లేదా విక్రాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ విశ్వం హెచ్చరించారు కొవ్వూరు పట్టణ ఇన్స్పెక్టర్ విశ్వం ఎస్ఐ విజయ్ కుమార్ వారి సిబ్బంది పలు ప్రాంతాలలో బుధవారం తనిఖీలు నిర్వహించినారు.ఇన్స్పెక్టర్ విశ్వం విలేకరులతో మాట్లాడుతూ దీపావళి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో కొందరు వ్యక్తులు అక్రమంగా బాణాసంచా తయారీ, నిల్వ లేదా విక్రయాలు చేపడుతున్నట్లు సమాచారం అందిందని, అందువల్ల ఇలాంటి కేంద్రాలపై కఠిన చర్యలు తీసు కుంటము అని తెలిపారు.బాణాసంచా తయారీకి సంబంధించిన కేంద్రాలు అధికారుల అనుమతు లతో మాత్రమే నడపాలి.పేలుడు పదార్థాలు నిల్వ చేసేటప్పుడు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలి.అనుమతులు లేని వారు తయారీ లేదా విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి, అక్రమ బాణా సంచా తయారీ లేదా నిల్వ జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే డయల్ 112 కు లేదా కొవ్వూరు టౌన్ పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. బాణసంచా తయారీ కేంద్రాల వద్ద సదర్ కేంద్రాల యొక్క యజమానులు ఇసుక ను నీటిని అందుబాటులో ఉంచాలని ఎటువంటి ప్రమాదాలు సంభవించిన ఎదుర్కోవడానికి కావలసినటువంటి చర్యలను తీసుకోవాలని. 18 సంవత్సరాల లోపు మైనర్ యొక్క బాలబాలికలను తయారీ కేంద్రాల వద్ద లేదా విక్రయాల వద్ద వినియోగించరాదని దానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించన యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకొనబడతాయని హెచ్చరికలు జారీ చేసినారు.

ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత బాధపడే కంటే జరగకుండా తగిన చర్యలు తీసుకొనడం చాలా శ్రేయస్కరమని ప్రజల యొక్క ప్రాణ నష్టం గానీ ఆస్తి నష్టం కాని జరగకుండా ప్రభుత్వం వారి యొక్క అనుమతులు పొందిన వారి మాత్రమే బాణసంచా నిలువలు గాని తయారీ గాని చేయాలని,ఇన్స్పెక్టర్ ప్రజలకు సూచించారు బాణాసంచా తయారీలో అజాగ్రత్త వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుంది. చిన్న పొరపాటు కూడా ప్రాణ నష్టం కలిగించవచ్చు. కాబట్టి ఎవరూ చట్ట విరుద్ధంగా బాణాసంచా తయారీ లేదా నిల్వలు చేయరాదు. పిల్లలు, యువతులు సురక్షితంగా దీపావళి జరుపుకోవాలని" అన్నారు.కొవ్వూరు టౌన్ పోలీస్ సిబ్బంది ఈ తనిఖీలను కొనసాగిస్తూ, ప్రజల భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారని తెలిపారు.

# జాతీయ పోషక దినోత్సవ కార్యక్రమాలు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

జాతీయ పోషక దినోత్సవాల్లో భాగంగా మండలంలోని ఖ%శీ%డేపల్లి గ్రామంలో, అంగన్వాడి 2 సెంటర్ సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అంగనవాడి కేంద్రంలో పోషకాహారం, ఆహార పదార్థాలు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్న పిల్లలకి ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. బాలింతలు గర్భిణీ స్త్రీలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని రక్తహీనత లేకుండా ప్రతి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జెట్టి మాణిక్యం, సెక్టార్ గల అంగన్వాడి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# ఈనెల 12 నంద్యాలలో జరుగుతున్న యం ఆర్ పి యస్ అధినేత పద్మశ్రీ మందా క్రిష్ణ మాదిగ పర్యటన విజయవంతం చేయాలి

**నీలగిరి వార్త అక్టోబర్ 08**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందా క్రిష్ణ మాదిగ పద్మ అవార్డు అందుకోని , మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పోరాట ఫలితం వర్గీకరణ సాధించి మొదటి సారి గా ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటన లో బాగంగా ఈనెల 12 తేదిన నంద్యాల లో జరుగుతున్న భారీ బహిరంగ సభ ను మంత్రాలయం నియోజకవర్గం లో అన్ని గ్రామాలు నుండి మాదిగలు భారీ ఎత్తున తరలి వచ్చి అఖండ స్వాగతం పలికి బహిరంగ సభ ను విజయవంతం చేయాలని మంత్రాలయం నియోజకవర్గం నాయకులు సల్మాన్ రాజు,సామేల్,దేవన్న,జయన్న, రాజు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప,రాము,క్రిష్ణా, ప్రకాష్,ముక్రన్న, హనుమంతు, బసవరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు

# బస్ ఛార్జీల పెంపునకు నిరసన నేడు బిఆర్ఎస్ చలో బస్ భవన్

**హైదరాబాద్,అక్టోబర్8నీలగిరి వార్త**

నగరంలో బస్ ఛార్జీల పెంపును నిరసిస్తూ..ఛలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. ఈ మేరకు గురువారం బస్ భవన్ దగ్గర బీఆర్ఎస్ నేతలు నిరసన చేపట్టనున్నారు. సిటీలో ఆర్టీసీ ఛార్జీల పెంపును ఖండిస్తూ.. బీఆర్ఎస్ ఆందోళనకు దిగనుంది. ఈ నేపథ్యంలో మెహిదీపట్నం నుంచి బస్ భవన్ వరకు ఆర్టీసీ బస్సులో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఇతర నేతలు ప్రయాణం చేయనున్నారు. బస్ భవన్‌కు చేరుకుని ఆర్టీసీ ఎండీకి ఛార్జీల పెంపుపై మెమోరాండం ఇవ్వనున్నారు. ఈ మేరకు బస్ భవన్ ముందు ధర్నా చేపట్టి సిటీ బస్సుల్లో పెంచిన ఛార్జీలు తగ్గించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేయనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని బస్సుల్లో ఛార్జీలు పెంచిన విషయం తెలిసిందే. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఈ-ఆర్డినరీ, ఈ-ఎక్స్‌ప్రెస్, మెట్రో డీలక్స్, ఈ-మెట్రో, ఏసీ సర్వీసుల్లో ఛార్జీలు పెంచింది. ఈ మేరకు మొదటి మూడు స్టేజిలకు రూ.5, 4వ స్టేజి నుంచి రూ.10 అదనపు ఛార్జీలు వసూలు చేస్తోంది. మెట్రో డీలక్స్, ఈ-మెట్రో ఏసీ సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ.5, రెండో స్టేజీ నుంచి రూ.10 అదనపు ఛార్జీలు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో పెంచిన బస్సు ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్ పార్టీ ఛలో బస్ భవన్‌కు పిలుపునిచ్చింది.

# రసాయనశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

**న్యూఢిల్లీ,అక్టోబర్8నీలగిరి వార్త**

రసాయన శాస్త్రంలో విశేష పరిశోధనలు జరిపిన ముగ్గురు శాస్త్రవేత్తలకు 2025కు గాను నోబెల్ బహుమతి లభించింది. మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ అభివృద్ధి చేసినందుకు గాను సుసుము కిటాగవా, రిచర్డ్ రాబ్సన్, ఒమర్ ఎమ్ యాఘీలకు నోబెల్ బహుమతిని అందించనున్నట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ తెలిపింది. వీరు కొత్త రకం మాలిక్యూలర్ ఆర్కిటెక్చర్ అభివృద్ధి చేసినట్లు నోబెల్ కమిటీ వెల్లడించింది. గతేడాది కూడా రసాయన శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి లభించింది. ప్రొటీన్లపై విశేష పరిశోధనలు చేసిన డేవిడ్ బేకర్, డెమిస్ హసాబిస్, జాన్ జంపర్‌లు ఈ పురస్కారం అందుకున్నారు. కాగా, ఈ ఏడాది ఇప్పటికే వైద్య శాస్త్రంలో బ్రంకోవ్, ఫ్రెడ్ రామ్స్‌డెల్, డాక్టర్ షికోమ్ సకాగుచీకి నోబెల్ బహుమతి ఎంపికయ్యారు. అలానే భౌతిక శాస్త్రంలో జాన్ క్లార్క్, జాన్ ఎం మార్టినిస్, మైఖేల్ హెచ్ డెవొరెట్‌ను నోబెల్ కమిటీ ప్రకటించింది. గురువారం సాహిత్యం, శుక్రవారం శాంతి బహుమతి, అక్టోబర్ 13న అర్థశాస్త్రంలో ఈ పురస్కారం అందుకోనున్న వారి పేర్లను ప్రకటిస్తారు. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి రోజైన డిసెంబర్ 10న విజేతలకు అవార్డులను అందజేస్తారు.